నేటి కందం- నేటికి అందం

"బడిబాట"కు "ప్రేరణ"నిడ
వడివడిగా యడుగు లిడుచు బాధ్యత తోడన్
కడసందులో కలెక్టరు
తడి కన్నులతోడ కలిసె తన విద్యార్థిన్ !!

(బడిబాట కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ బడికి హాజరు కాని విద్యార్థి ఇంటికి తనకు తానుగా వెళ్ళి అతనికి ప్రోత్సాహం అందించాడు.)



-రాధశ్రీ
సెల్:9494481210


# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com


సామాజిక మౌలిక
సమస్యల పరిష్కృతి
చేస్తే కదా అశాంతికి
శాశ్వతంగా నిష్కృతి.
అణచేస్తూ ఉద్యమాలు
ఆపదం పగటికల
చెట్టు కొమ్మ నరికేసినా
చిగురిస్తది ఎప్పటిలా



-వేల్పుల నారాయణ
9440433475


హైదరాబాద్ శనివారం 22-11-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 ▪ Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:85 పేజిలు:6 వెల: రూ.1/-


## ఇండస్ట్రియల్ పాలసీపై కేటీఆర్ అవాస్తవాలు చెప్పారు..

### -మంత్రి శ్రీధర్ బాబు మండిపాటు



హైదరాబాద్, నవంబర్ 21: తెలంగాణలో గత కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక అరచకానికి పాల్పడిందని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ ఆలోచనలో ఇంకా మార్పు రావడం లేదని మండిపడ్డారు. ఇండస్ట్రియల్ పాలసీపై కాంగ్రెస్ ప్రభుత్వం గురించి కేటీఆర్ అవాస్తవాలు చెప్పారని ఫైర్ అయ్యారు. ఇండస్ట్రియల్ పాలసీపై కేటీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇవాళ(శుక్రవారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు మంత్రి శ్రీధర్ బాబు.

లీజ్ భూములను ఫ్రీ హోల్డ్ చేయాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జీవోలు తెచ్చారని గుర్తుచేశారు. ఫ్రీ హోల్డ్ భూములకు ఇన్పాక్ట్ ఫీజు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చే ప్రయత్నం చేస్తోందని స్పష్టం చేశారు. కేటీఆర్ చెప్పే 30శాతం భూమి విలువ కాదని... కేవలం కన్వర్షన్ ఫీజు మాత్రమేనని తేల్చిచెప్పారు. ఫ్రీ హోల్డ్‌కు... లీజు భూములకు సంబంధం లేకుండా కేటీఆర్ వ్యాఖ్యలు చేశారని దుయ్యబట్టారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో తెచ్చిన జీవోలను ఇప్పుడు అమలు చేస్తున్నామని వివరించారు. ఇండస్ట్రియల్ పాలసీపై కేటీఆర్ వ్యాఖ్యలు అడ్డగోలుగా ఉన్నాయని మండిపడ్డారు. తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు అవాస్తవాలని ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహించారు. కన్వర్షన్‌కు... భూమికి లింక్ పెట్టి రాజకీయం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి శ్రీధర్ బాబు.

'గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక భూములు కన్వర్షన్ చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా బీఆర్ఎస్ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. పరిశ్రమలు కావాలి అనుకునే వాళ్లే దరఖాస్తు చేసుకోవచ్చు. కేటీఆర్ చెప్పిన పేర్లు కలిగిన వాళ్లు ప్రభుత్వంలో లేరని.. వారితో ఎంవోయూ చేసుకున్నట్లు నిరూపిస్తే మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఆధారాలు లేకుండా నిరాధారమైన ఆరోపణలు చేయెుద్దు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయిన తర్వాత బీఆర్ఎస్ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ అవ్వకుండా బీఆర్ఎస్ అడ్డుపడుతుంది. సొంత భూములు ఉన్న వాళ్లు కన్వర్షన్ చేసుకోవచ్చు. కేటీఆర్ గాలి మాటలు మానుకోవాలి. కన్వర్షన్ వల్ల రూ.4 వేల కోట్ల నుంచి రూ.5వేల కోట్లు వస్తుందని అంచనా వేస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

కేటీఆర్ పొంతన లేకుండా మాట్లాడుతున్నారు..

'ఫ్రీ హోల్డ్, లీజ్ ల్యాండ్ మధ్య పొంతన లేకుండా కేటీఆర్ మాట్లాడారు. అర్థవంతమైన చర్చ మొదలు పెడితే సమాధానం చెప్పొచ్చు కానీ అవాస్తవాలు ప్రచారం చేయడంలో మీ తర్వాతే ఎవరైనా... ఇష్టారాజ్యంగా కేటీఆర్ మాట్లాడుతున్నారు. ప్రభుత్వ భూములకు సంబంధించి గత ప్రభుత్వం ఒక గ్రిడ్ పాలసీ తెచ్చింది. వారు అప్పుడు చేసిన పనులన్నీ బయటకు తీయాల్సి ఉంది. అప్పుడు కన్వర్షన్ ఫీజు తీసుకుని పాలసీ తెచ్చారు.. మరి ఇందులో ఎన్ని లక్షల కోట్ల మతలబు ఉందో కేటీఆర్ చెప్పాలి. ఆనాడు ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా రాష్ట్ర గౌరవం గురించి ఆలోచించి భయాందోళనలు సృష్టించలేదు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ఆదాయ వనరులకు గండి పెట్టాలని బీఆర్ఎస్ చూస్తోంది' అని మంత్రి శ్రీధర్ బాబు ధ్వజమెత్తారు.

బీఆర్ఎస్‌కు పగలే చుక్కలు..

'పరిశ్రమలు కావాల్సిన వారు ఫీజు కట్టుకుంటారు. ఆధారాలు ఉంటే మాట్లాడండి. కేటీఆర్ చెప్పిన పేర్లు ఉన్న వారు ప్రభుత్వంలో లేరు. ఎవరితో ఒప్పందం చేసుకున్నావో ఆధారాలు బయట పెట్టండి.. వేం ఎలాంటి చర్యలు తీసుకుంటావో చూడండి. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయినప్పటి నుంచి బీఆర్ఎస్‌కు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. అందుకే ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. తెలంగాణకు పెట్టుబడులు రావాలి, ఉపాధి అవకాశాలు పెంచాలని మా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. మా ప్రభుత్వం హైదరాబాద్‌ని గ్లోబల్ సిటీగా చేయాలని చేస్తున్న ఆలోచనలని అడ్డుకోవాలని బీఆర్ఎస్ నేతలు చూస్తున్నారు' అని మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కూలిన భారత్ తేజస్ యుద్ధ విమానం

న్యూఢిల్లీ, నవంబర్ 21: దుబాయ్‌లో జరుగుతున్న ఎయిర్ షో లో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రదర్శనలో పాల్గొంటున్న భారత వాయుసేనకు చెందిన తేజస్ యుద్ధ విమానం శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మికంగా కుప్పకూలింది. విమానం నేలకు పడిన వెంటనే భారీగా మంటలు చెలరేగి, అక్కడ ఉన్న వారిలో భయాందోళన నెలకొంది. ఈ ప్రమాదంలో పైలట్ పరిస్థితి ఇంకా స్పష్టంగా తెలియలేదు. అయితే ప్రమాద తీవ్రతను పరిగణనలోకి తీసుకుంటే అతను ప్రాణాలతో బయటపడే అవకాశం చాలా తక్కువగా ఉన్నట్లు స్థానిక వర్గాలు భావిస్తున్నాయి. ఘటన జరిగిన క్షణాల దృశ్యాలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా వెలుగు చూడాల్సి ఉంది.

## ఏపి విద్యార్థుల టెన్త్ ఎగ్జామ్స్ షెడ్యూల్ విడుదల

అమరావతి, నవంబర్ 21:ఆంధ్రప్రదేశ్ పదోతరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల చేసింది రాష్ట్ర ఎస్ఎస్‌సీ బోర్డు. 2026 మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఏపీ టెన్త్ ఎగ్జామ్స్ జరుగనున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని ప్రకటించింది.

16న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీష్, 23న మ్యాథ్స్, 25న భౌతికశాస్త్రం, 28న జీవశాస్త్రం, 30న సాంఘిక శాస్త్రం, 31న ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్2), ఏప్రిల్ 1న సెకెండ్ లాంగ్వేజ్ పేపర్2 పరీక్షలు జరుగుతాయని అధికారులు ప్రకటించారు. ఈ మేరకు ఏపీ ఎస్ఎస్‌సీ బోర్డు అధికారులు ఇవాళ(శుక్రవారం) ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు అధికారులు.

## జేఎన్‌టీయూ విద్యార్థుల ప్రతిభ దేశానికి గర్వకారణం

హైదరాబాద్, నవంబర్ 21:జేఎన్‌టీయూ వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. జేఎన్‌టీయూ ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదని.. ఇది దేశానికి, ముఖ్యంగా తెలంగాణకు గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. ఇంజనీర్లను తయారు చేసే శక్తివంతమైన దేశ ఇంజిన్ అని ప్రశంసించారు.

ఇస్రో నుంచి గూగుల్ డిఆర్‌డిఓ నుంచి టెల్సా వరకు జేఎన్‌టీయూ విద్యార్థుల ప్రతిభ ప్రపంచానికి ఎంతో గర్వకారణమన్నారు.

విద్య అనేది ఖర్చు కాదని, భవిష్యత్తును నిర్మించే పెట్టుబడని విద్యార్థులకు భట్టి విక్రమార్క సందేశం ఇచ్చారు.

ఉద్యోగాలు వెతికే వారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారిగా ఎదగాలని సూచించారు. మొదటి 60 ఏళ్ల కంటే, వచ్చే 60 ఏళ్లు మరింత మహోన్నతంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం .. భారీగా ఆస్తి నష్టం





సంగారెడ్డి,నవంబర్ 21:సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం ధనసిరి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగి ఇల్లు పూర్తిగా దగ్ధమై భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. కామిరెడ్డి మల్లారెడ్డి అనే రైతు చెందిన ఇంట్లో ప్రమాదవశత్తు షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగాయి.

జహీరాబాద్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో హుటాహుటిన ఫైర్ రేంజర్ తో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే మంటలు భారీగా చెలరేగడంతో మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ పూర్తిగా కాలిపోయింది. ఇంట్లో తిండి గింజలతోపాటు బట్టలు, వస్తువులు వెండి, బంగారం ఆభరణాలు, నగదు తదితర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి.

కుటుంబ సభ్యులు ఒంటిపై ఉన్న బట్టలతోనే మిగిలిపోవడంతో బాధిత రైతు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు. సంఘటన స్థలాన్ని పోలీసులు, రెవెన్యూ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని వివరాలను అడిగి తెలుసుకున్నారు.

జహీరాబాద్ పట్టణ సమీపం రంజోల్ గ్రామ సమీపంలోని స్క్రాప్ దుకాణంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి వస్తువులు పూర్తిగా కాలిపోయాయి.

సంఘటన స్థలాన్ని జహీరాబాద్ రూరల్ పోలీసులు సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## కారుకు సైడ్ ఇవ్వలేదని ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 21:(నేటినిజం ప్రతినిధి): జిల్లాలో కారుకు సైడ్ ఇవ్వలేదని ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. పెద్దాయనను కాలితో తన్నుతూ దాడి చేసిన కారు డ్రైవర్‌పై సర్వత్రా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ దాడిపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. దాడికి గురైన ఆర్టీసీ డ్రైవర్ బాలరాజుతో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా బాలరాజు కంట తడి పెట్టుకున్నారు. మంత్రితో ఫోన్లో మాట్లాడుతూనే తీవ్ర 'ఇన్నేళ్లుగా ఎలాంటి రీమార్క్ లేకుండా పని చేశా. బెస్ట్ డ్రైవర్‌గా అవార్డు కూడా అందుకున్నా సార్. నా తప్పు లేకున్నా నన్ను కొట్టాడు. తాగి వచ్చి తలపై కొట్టాడు... కాళ్లతో తన్నాడు' అంటూ బాలరాజు కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో ఆయనను ఫోన్లోనే ఓదార్చారు మంత్రి. ధైర్యంగా ఉండాలని.. దాడి చేసిన వ్యక్తిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ డ్రైవర్‌కు మంత్రి పొన్నం భరోసా ఇచ్చారు.

మరోవైపు ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన కారు డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లాలోని చిన్నకోడూరు మండలం గంగాపూర్‌కు చెందిన శ్రీకాంత్ బుధవారం నాడు ఇల్లంతుకుంట మండలం వల్లంపట్ల నుంచి స్వగ్రామానికి వెళ్తున్నాడు. అతడి ముందు ఆర్టీసీ బస్సు వెళ్తోంది. అయితే తన కారుకు సైడ్ ఇవ్వలేదన్న కోపంతో బస్సును చేజ్ చేసి ఆపి మరీ బస్సులోకి వచ్చి డ్రైవర్ బాలరాజుపై విరుచుకుపడ్డారు. డ్రైవర్‌పై ఇష్టం వచ్చినట్లు దాడి చేశాడు. కాళ్లతో తన్నుతూ విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డాడు. పక్కనే ఉన్న ప్రయాణికులు కారు డ్రైవర్‌ను ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ పట్టించుకోలేదు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దాడి దృశ్యాలను బస్సులోని కొందరు వ్యక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఆ వీడియో వైరల్‌గా మారింది. ఈ ఘటనను మంత్రి పొన్నం తీవ్రంగా ఖండించారు. విధుల్లో ఉన్న ఆర్టీసీ ఉద్యోగిపై ఉద్దేశపూర్వకంగా దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. సిరిసిల్ల జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి, దాడి చేసిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు ఆర్టీసీ డ్రైవర్ ఫిర్యాదుతో చర్యలు చేపట్టారు. దాడికి పాల్పడ్డ కార్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేస్తే కఠిన చర్యలు తప్పవని సిరిసిల్ల సీఐ హెచ్చరించారు.

## భారతదేశంలో స్వదేశీ వస్తువుల వినియోగం పెరగాలి: రామచంద్రరావు

హైదరాబాద్, నవంబర్ 21: భారతదేశంలో స్వదేశీ వస్తువుల వినియోగం పెరగాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సూచించారు. ప్రజల ఆలోచనా స్వదేశీ వస్తువులని వినియోగించేలా ఉండాలని కోరారు. భారతదేశం ఇతర దేశాల వస్తువుల మీద ఆధారపడకూడదని ఆత్మనిర్భర్ భారత్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు.

ఇవాళ హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆత్మనిర్భర్ భారత్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో రామచంద్రరావు, బీజేపీ నేతలు చంద్రశేఖర్ తివారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడారు. యాంటీ ఇండియా ఐడియాలజీ ఉన్నవారికి కాంగ్రెస్ నిన్న ఇందిరా గాంధీ అవార్డులు ఇవ్వడం దుర్మార్గమని మండిపడ్డారు.

2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా మనమందరం ముందుకెళ్లాలని సూచించారు. చైనా, అమెరికా తమ ఉత్పత్తులను పెంచి.. ప్రపంచ దేశాలను తమ గుప్పిట్లో పెట్టుకున్నాయని విమర్శించారు. గతంలో మాదిరిగా ఇప్పుడు ఎవరి మీద భారతదేశం ఆధారపడే పరిస్థితి లేదని తెలిపారు. ఆపరేషన్ సింధూర్ స్వదేశీ ఆయుధాలతో జరిగిందని.. అందుకే ఈ ఆపరేషన్ అంత సక్సెస్ అయ్యిందని రామచంద్రరావు పేర్కొన్నారు.

## కూటమి కోసం పెద్ద త్యాగం.. 20 ఏళ్ల తర్వాత 'హోం'ను వదిలేసిన నితీశ్..!

న్యూఢిల్లీ, నవంబర్ 21: పదోసారి బిహార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించిన నితీశ్ కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల భాగస్వామి ఎన్డీయే కూటమి కోసం 'హోం శాఖ' ను సీఎం వదిలేశారు. రెండు దశాబ్దాలుగా చూసుకున్న హోంను భారతీయ జనతా పార్టీకి సీఎం నితీశ్ అప్పగించారు. ఆయన శుక్రవారం ఉపముఖ్యమంత్రి సమ్రాట్ చౌధరీకి బాధ్యతలు కట్టబెట్టారు. ఈ పరిణామంతో బిహార్‌లో అత్యధిక సీట్లు గెలుపొందిన బీజేపీ డ్రైవింగ్ సీట్లో ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి.

ఇటీవల రాష్ట్రంలో జరిగిన 18వ సార్వత్రిక ఎన్నికల్లో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభంజనం సృష్టించింది.

రెండొందలకు పైగా సీట్లతో స్పష్టమైన మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కూటమి సభ్యులతో శాసనసభాపక్ష నేతగా ఎంపికైన నీతీశ్ నవంబర్ 20వ తేదీన పట్నాలోని గాంధీ మైదానంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కూటమి ఎమ్మెల్యేలు నొచ్చుకోకుండా ఇద్దరు ఉపముఖ్యమంత్రులను నియమించుకున్న ఆయన అనంతరం మంత్రివర్గం కూర్పుపై కసరత్తు చేశారు.

## చొరబాటుదారులకు కొన్ని పార్టీల అండ.. మమతాబెనర్జీకి అమిత్ షా కౌంటర్



న్యూఢిల్లీ, నవంబర్ 21: అక్రమంగా దేశంలోకి వస్తున్న చొరబాటుదారులను కొన్ని రాజకీయ పార్టీలు రక్షించే ప్రయత్నం చేస్తున్నాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ని ఉద్దేశించి ఆయన పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు.

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై మమతా బెనర్జి సీఈసీ జ్ఞానేశ్వర్‌కు లేఖ రాసిన నేపథ్యంలో అమిత్ షా 'ఎక్స్' వేదికగా ఈ విధంగా స్పందించారు. కొన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు చొరబా టుదారులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. చొరబాటుదారులను అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకమని చెప్పారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉందని, కానీ కొన్ని రాజకీయ పార్టీలు చొరబాటుదారులను సమర్థించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. అయితే ఆయన నేరుగా మమతా బెనర్జి పేరును ప్రస్తావించలేదు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిలిపివేయాలని విపక్షాల నుంచి డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో షా పై వ్యాఖ్యలు చేశారు.

కాగా, ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ మమతా బెనర్జీ సీఈసీకి లేఖ రాశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ బెంగాల్‌లో అరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతోందని ఆరోపించారు. ప్రణాళిక లేకుండా, స్పష్టమైన సమాచారం లేకుండానే ఎస్ఐఆర్ చేపట్టారని మండిపడ్డారు.

## పెండింగ్ భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్ బీఎం సంతోష్

గద్వాల నవంబర్ 21: పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తులను నిబంధనల మేరకు వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో భూ-భారతి, మీ సేవ దరఖాస్తులు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, ఎఫ్-లైన్ పిటిషన్లపై మండలాల వారీగా తహసీల్దార్లతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.

వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్‌లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు. ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి. తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు అనుగుణంగా తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.

వచ్చిన దరఖాస్తులు ఆరు నెలలు దాటిన వాటిని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని వెంటనే పూర్తి స్థాయిలో పరిష్కరించాలన్నారు. ఆర్డీవో, తహసీల్దార్ల లాగిన్‌లలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భూభారతి దరఖాస్తులలో ప్రభుత్వ భూములు లేదా కాలువలకు సంబంధించిన అంశాలు ఉంటే సర్వేయర్లు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీంచి నివేదిక సమర్పించాలన్నారు.

దరఖాస్తులను తిరస్కరించే ముందు స్పష్టమైన కారణాలను తెలియజేస్తూ రిజెక్ట్ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ కార్యాలయంలో ఆదాయం, కుటుంబ ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ తదితర సర్టిఫికెట్లు నిర్ణీత సమయంలో జారీ చేయాలన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పెండింగ్ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని,పెండింగ్‌లో ఉన్న ఎఫ్-లైన్ పిటిషన్లను వెంటనే పూర్తి చేయాలన్నారు.

జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని వెల్లడించారు. తహసీల్దార్లు తమ పరిధిలోని పాఠశాలలు, వసతి గృహాలను సందర్శిస్తూ ఉండాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాలు అందిస్తున్నారా లేదా పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో అలివేలు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డు ఏడీ రామ్ చందర్, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు

# పిల్లల్ని దత్తత ప్రక్రియ భారత్‌లో బహు భారమా !

## (22 నవంబర్ "జాతీయ దత్తత దినోత్సవం" సందర్భంగా)

భారత్‌లో అధికారికంగా ప్రతి ఏట అత్యధికంగా దాదాపు మూడు వేలకు పైగా పిల్లలు దత్తత ప్రక్రియలో కుటుంబాలను మారడం జరుగుతున్నది. 2024 – 25లో 4,515 మంది, 2023 – 24లో 3,142 మంది పిల్లలు దత్తత ద్వారా మారడం కొనసాగుతున్నది. అధికారికంగా దత్తత తీసుకునే ప్రక్రియ చాలా సంక్లిష్టమైనదిగా, ఎక్కువ కాలం పట్టే ప్రక్రియగా గుర్తించబడింది. పిల్లల్ని దత్తత తీసుకోవడాన్ని ప్రోత్సహించడం, దత్తత తీసుకున్న కుటుంబాలను గుర్తించి ప్రశంసించడం, ప్రక్రియ పట్ల అవగాహన కలిపించడానికి ప్రతి ఏట 22 నవంబర్ రోజు "జాతీయ దత్తత దినోత్సవం (నేషనల్ అడాప్షన్ డే)" పాటించడం జరుగుతున్నది. పిల్లలు కాని దంపతులు, ఇతర సందర్భాల్లో శాశ్వతంగా పిల్లలను తన కుటుంబాల్లోకి దత్తత తీసుకోవడం, ఆ కుటుంబాలను ప్రోత్సహించడం, ఆ పిల్లల్ని జాగ్రత్తగా పెంచడం, దత్తత పట్ల అవగాహన కల్పించడం, దత్తతకు సంబంధించిన సంస్థల వివరాలు తెలుసుకోవడం లాంటి అంశాలు ఈ రోజు చర్చించబడతాయి. 2025 జాతీయ దత్తత దినోత్సవం ఇతివృత్తంగా "పిల్లల్ని గుర్తించడం : నూతన చిరకాల బంధాలను ఏర్పరచడం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

దత్తత అనేది ఓ అద్భుత ప్రక్రియ. ఇది అనాథల జీవితాల్లో మార్పులను తీసుకువస్తుంది. దత్తత తీసుకున్న పిల్లల పట్ల ప్రేమను కుమ్మరిస్తూ, మానవత్వానికి మరో నిర్వచనంగా నిలవడం, వారి శ్రేయస్సుకు పాటు పడే కుటుంబాలను గూర్చి చర్చించడం జరుగుతుంది. దత్తత పిల్లలు తమ జీవితాల్లో తగు చేయూత, ప్రేమ, శిక్షణ, విద్య, భద్రత లాంటివని పొందుతారు. ఈ రోజున దత్తత తీసుకున్న దంపతులు, దత్తతకు వెళ్లిన పిల్లలు నూతన కుటుంబ జీవితాలను అనుభవిస్తారు. దత్తత ప్రక్రియ పట్ల అవగాహన కలిపించడం, దీనికి సంబంధించిన సవాళ్లను అధిగమించడం జరుగుతుంది. అనాథ పిల్లల్ని ఆదుకునే ఒక పవిత్ర ప్రక్రియగా దత్తత గుర్తించబడింది. పేగు బంధానికి సరి సమానంగా దత్తత బంధం నిలవాలని కోరుకుంటారు. అనాథ పిల్లల ఉజ్వల భవిత, కుటుంబాల్లో ప్రేమానుబంధాలు, సంతోషంగా కుటుంబ జీవితాలను గడపడం లాంటివని దత్తతతో ముడిపడి ఉంటాయి.

దత్తత ఓ గొప్ప సమాజ సేవ అని, ప్రేమల పందిరి వలె పిల్లలతో కూడిన కుటుంబ వాతావరణం సృష్టించబడడానికి, అనాథ పిల్లలు తమ బాల్యాన్ని క్రమ పద్ధతిలో గడపడానికి దత్తత దోహదపడుతున్నది. అనాథ పిల్లలకు నమ్మకం, ప్రేమలు పరిచయం చేసే కుటుంబాలు లభిస్తాయి. దత్తత ద్వారా అధిక సంఖ్యలో అనాథ పిల్లల్ని కాపాడవచ్చని గమనించాలి. దత్తత ప్రక్రియలో ఓపిక, మార్గదర్శనం, చేయూత అవసరం అవుతాయి. దత్తత తీసుకోవడంలో పౌర సమాజం, సంస్థలు, ప్రభుత్వ యంత్రాంగం, అవగాహన వేదికలు, కుటుంబాలు, మిత్రులు లాంటి వారి సమన్వయం అవసరం అవుతుంది. ఒక పవిత్రమైన దత్తత ద్వారా ఇరు పక్షాలు తమ కోరికలను తీర్చకపోవడం జరుగుతుంది. దత్తతను ఒక శాశ్వత బంధంగా నిలుపుకుంటూ అనాథలు లేని పౌర సమాజ స్థాపనకు కృషి చేద్దాం.

–డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# సర్దార్‌ఏ150 ఐక్యతా మార్చ్ ఐక్య భారత్ హృదయస్పందన

న్యూఢిల్లీ, నవంబర్ 21: సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ దేశ గౌరవాన్ని, దేశవ్యాప్తంగా పౌరులు, యువత భాగస్వామ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా సర్దార్ ఏ150 ఐక్యతా మార్చ్ పాదయాత్రను ఎమ్‌వై భారత్ ద్వారా నిర్వహిస్తోంది. సర్దార్ పటేల్ ఆలోచనలు, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ వికసిత్ భారత్ దార్శనికత స్ఫూర్తిగా ఈ ప్రచారంలో 'ఏక్ భారత్-ఆత్మనిర్భర్ భారత్' ప్రధాన ఇతివృత్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తు న్నారు.

భారత ఉక్కు మనిషి అసమాన కృషి, శాశ్వత వారసత్వాన్ని గౌరవిస్తూ భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న రెండేళ్ల వేడుకల్లో (2024-2026) భాగంగా ఈ కార్యక్రమాన్ని 2025, అక్టోబర్ 6న కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు, కార్మిక, ఉపాధి శాఖల మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ, యువజన వ్యవహారాలు, క్రీడల సహాయ మంత్రి శ్రీమతి రక్షా ఖడ్సే ప్రారంభించారు.

డిజిటల్ కార్యకలాపాలతో ప్రారంభమైన ఈ ప్రచారంలో రీల్ పోటీ, వ్యాస రచన, సర్దార్‌ఏ150 యంగ్ లీడర్స్ క్విజ్ నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయి కార్యకలాపాల్లో భాగంగా దేశవ్యాప్తంగా జిల్లా స్థాయిలో... కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో పాదయాత్రలు నిర్వహిస్తున్నారు. జాతీయస్థాయి పాదయాత్రకు అనుగుణంగా గుజరాత్‌కు అన్ని జిల్లాల నుంచి జిల్లాస్థాయి ప్రతినిధుల యాత్రనూ నిర్వహిస్తున్నారు. రెండు నెలల పాటు జరిగే ఈ ప్రచార కార్యక్రమం 2025, డిసెంబర్ 6న ముగుస్తుంది.

ఈ రోజు న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ మాట్లాడుతూ... ప్రస్తుతం జరుగుతున్న జిల్లా స్థాయి పాదయాత్రల పురోగతిని మీడియాకు వివరించారు. జాతీయస్థాయి పాదయాత్ర ముఖ్యాంశాలను వివరిస్తూ... "కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు... కచ్ నుంచి కోహిమా వరకు... లక్షలాది మంది జాతీయ ఐక్యత కోసం కలిసి నడిచారు. ఇది సర్దార్ వల్లభాయ్ పటేల్ వారసత్వాన్ని గౌరవించే వేడుక. అదే సమయంలో ఇది యువ శక్తిని జాతి నిర్మాణం, వికసిత్ భారత్ లక్ష్యం దిశగా మళ్లించే జాతీయ ఉద్యమం కూడా." అన్నారు.

"గత కొన్ని నెలలుగా యావత్ దేశం ఒకే స్ఫూర్తితో కదులుతోంది. ఉత్తరం నుంచి దక్షిణం వరకు... తూర్పు నుంచి పడమర వరకు... మొత్తం 842 పాదయాత్రలు జరిగాయి. ఈ సంఖ్య కేవలం గణాంకాలు కాదు... ఐక్య భారత హృదయ స్పందనను సూచిస్తుంది. స్వచ్ఛత, స్వదేశీ, స్వయం-సమృద్ధిల సందేశం పాదయాత్ర ప్రధాన ఇతివృత్తంగా ఉంది'' అని ఆయన అన్నారు.

యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ సహాయ మంత్రి శ్రీమతి రక్షా ఖడ్సే సైతం ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. యువజన వ్యవహారాల శాఖ కార్యదర్శి డాక్టర్ పల్లవి జైన్ గోవిల్ మాట్లాడుతూ... డిజిటల్ దశ ముఖ్యాంశాలు, జిల్లా స్థాయి పాదయాత్రల సమయంలో విస్తృత స్థాయిలో జరిగిన జన సమీకరణను, త్వరలో జరగనున్న జిల్లాస్థాయి ప్రతినిధుల యాత్ర, జాతీయస్థాయి పాదయాత్రల రోడ్‌మ్యాప్‌ను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

2025 అక్టోబర్ 31న ప్రారంభమైన జిల్లాస్థాయి పాదయాత్రలు దేశవ్యాప్తంగా అశేష జనాదరణతో సాగుతున్నాయి. అన్ని రాష్ట్రాలు- కేంద్రపాలిత ప్రాంతాల్లో జిల్లా స్థాయి పాదయాత్రలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. 471 జిల్లాలు... 349 లోక్‌సభ... 329 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ 842 పాద యాత్రలు (జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో) నిర్వహిస్తున్నారు. 10 లక్షలకు పైగా పౌరులు, 11,000 లకు పైగా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, ఎన్‌జీవోలు, యువజన సంస్థలు ఉత్సాహంగా ఈ యాత్రల్లో పాల్గొంటున్నాయి.

ఈశాన్య ప్రాంతంలో జరిగిన 96 పాదయాత్రల్లో 70, 000 మందికి పైగా పాల్గొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో 14 పాదయాత్రలు నిర్వహించగా 17, 000 మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. లదాఖ్ ప్రాంతంలో నిర్వహించిన 3 పాదయాత్రల్లో 2,000 మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. తమిళనాడులో 30, కేరళలో 11 పాదయాత్రలు జరిగాయి.

రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, అస్సాం, ఉత్తరాఖండ్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోనూ అత్యధిక జనసమీకరణ నమోదైంది. ఢిల్లీ, జునాగఢ్ (గుజరాత్), కియోంఝర్ (ఒడిశా), జైపూర్ (రాజస్థాన్)ల నుంచి వరుసగా 15,000, 12,000, 10,000 మందితో ప్రధాన సమావేశాలు జరిగాయి. గుజరాత్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో జిల్లా స్థాయి పాదయాత్రతో పాటు అత్యధిక మంది భాగస్వామ్యాన్ని నిర్ధారించడం కోసం అన్ని ప్రాంతాల ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలోనూ పాదయాత్రలు నిర్వహించారు.

పాల్గొన్నవారంతా ఆత్మనిర్భర్ భారత్, నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞలు చేయగా... పాదయాత్ర మార్గాల వెంట ఉంచిన స్వదేశీ ఉత్పత్తుల స్టాళ్లు ఆత్మనిర్భర్ భారత్ ఇతివృత్తాన్ని చాటుతూ స్థానిక ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాయి. సంస్థల స్థాయిలో ముందస్తు కార్యకలాపాలను చేపట్టడం ద్వారా ఎమ్‌వై భారత్ యూనిట్లతో పాటు, ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ, ఇతర స్థానిక సంస్థలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాలు పంచుకున్నాయి.

జిల్లా స్థాయిలో పాదయాత్రలు ముగిసిన తర్వాత ఢిల్లీ, జైపూర్, నాగపూర్, ముంబయి నుంచి ప్రారంభమై గంగా, యమునా, నర్మదా, గోదావరి పరివాహక ప్రాంతాల వెంట ప్రతి జిల్లా నుంచి జిల్లా ప్రతినిధులు జాతీయస్థాయి పాదయాత్రతో గుజరాత్ దిశగా సాగుతారు. సంబంధిత పరివాహక ప్రాంతాల పరిధిలోని ప్రతి జిల్లా నుంచి ఇద్దరు వ్యక్తులు యాత్రలో చేరతారు. నాలుగు పరివాహక ప్రాంతాల వారు వేర్వేరు రోజుల్లో జాతీయ పాదయాత్రలో పాల్గొంటారు. ఈ దశలో యువత చర్చావేదికలు, శిక్షణా సంస్థల విస్తరణ, మార్కెట్ విస్తరణ, యోగా సెషన్‌లు, చెట్ల పెంపకం డ్రైవ్‌లు, పరిశుభ్రతా కార్యక్రమాల వంటి వరుస బహిరంగ కార్యకలాపాలు నిర్వహిస్తారు.

ఈ జాతీయస్థాయి పాదయాత్ర నవంబర్ 26న సర్దార్ వల్లభాయ్ పటేల్ కుటుంబ నివాసం అయిన కరమ్‌సద్ నుంచి ప్రారంభమై డిసెంబర్ 6న ఐక్యతా మూర్తి వద్ద ముగుస్తుంది. 11 రోజుల్లో దాదాపు 190 కిలోమీటర్ల దూరం ఈ యాత్ర సాగుతుంది. కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, సహాయ మంత్రులు, గవర్నర్లు, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ప్రతిరోజూ ఈ పాదయాత్రకు నాయకత్వం వహిస్తారు. ఈ దేశవ్యాప్త ఉద్యమంలో భాగం కావాలని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులనూ ఆహ్వానిస్తున్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం, వారసత్వం స్ఫూర్తిగా పది ఇతివృత్తాలను గురించి సర్దార్ సభల ద్వారా ప్రసంగించడానికి ప్రతిరోజూ కేబినెట్ మంత్రులు, ప్రముఖులు, జాతీయ నాయకులు వక్తలుగా పాల్గొంటారు. ప్రతి సాయంత్రం గ్రామసభలు నిర్వహిస్తారు. ఈ సమయంలో గ్రామ సంపర్క్ కార్యకలాపాలు జరుగుతాయి. ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిని ప్రతిబింబించే సాంస్కృతిక ప్రదర్శనలూ నిర్వహిస్తారు. ఈ పాదయాత్ర పూర్తిగా స్వదేశీ స్ఫూర్తిని, ఏక్ భారత్- ఆత్మనిర్భర్ భారత్ సందేశాన్నీ అందిస్తుంది.

ఈ మార్గంలో సర్దార్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ప్రదర్శనలు, సాంస్కృతిక ప్రదర్శనలు, సమాజ భాగస్వామ్యంతో కూడిన 150 నేపథ్య స్టాళ్లు ఏర్పాటు చేశారు. సహకార సంస్థలు, బార్డోలీ సత్యాగ్రహం, పరిపాలనా నాయకత్వం, రాజ్యాంగ దృక్పథం, చిన్న రాజ్యాల ఏకీకరణ వంటి ఇతివృత్తాలను 10 ప్రధాన సర్దార్ సభలు కవర్ చేస్తాయి.

పాదయాత్రలో పాల్గొనేవారు ప్రతిరోజూ 15-18 కిలోమీటర్లు నడవడంతో పాటు శాస్త్రీయ, జానపద ప్రదర్శనలు, ఐక్యతా స్ఫూర్తిని చాటే కళలు, సాంప్రదాయిక క్రీడలు, కీలకమైన ప్రభుత్వ పథకాల ప్రదర్శనలను తిలకిస్తారు. పాదయాత్ర మార్గంలోని సమీప గ్రామాల్లో ఎన్‌ఎస్‌ఎస్ విభాగాలు పాదయాత్ర సమయంలో సామాజిక అభివృద్ధి, అవగాహన కార్యకలాపాలను నిర్వహిస్తాయి.

రిజిస్ట్రేషన్లు సహా అన్ని కార్యకలాపాల వివరాలు ఎమ్‌వై భారత్ పోర్టల్ (సర్దార్‌ఏ150 యూనిటీ మార్చ్)లో అందుబాటులో ఉంటాయి. దేశవ్యాప్తంగా ఉన్న యువత దైనందిన జీవితాల్లో, పౌర బాధ్యతల్లో ఏక్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ ఆదర్శాలను భాగం చేసుకుంటూ ఈ చరిత్రాత్మక ప్రచారంలో పేరు నమోదు చేసుకుని చురుగ్గా పాల్గొనాలని ప్రోత్సహిస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లోని పుట్టపర్తిలో శ్రీ సత్య సాయిబాబా శత జయంత్యుత్సవాల విశేషాలను ప్రజలతో పంచుకున్న ప్రధాని

న్యూఢిల్లీ, నవంబర్ 21: ఆంధ్రప్రదేశ్‌లోని పుట్టపర్తిలో నిర్వహించిన శ్రీ సత్య సాయి బాబా శత జయంత్యుత్సవ విశేషాలను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రజలతో పంచుకున్నారు.

సామాజిక మాధ్యమం 'ఎక్స్' లో చేసిన వివిధ పోస్టుల్లో శ్రీ మోదీ ఇలా పేర్కొన్నారు:

"పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శత జయంత్యుత్సవాల్లో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నాను. కార్యక్రమంలోని కొన్ని విశేషాలివీ..."

"శ్రీ సత్య సాయిబాబా శత జయంత్యుత్సవాల సందర్భంగా ప్రత్యేక స్మారక నాణేన్ని, పోస్టల్ స్టాంపును విడుదల చేయడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను.""శ్రీ సత్యసాయి బాబా సందేశం స్థల, కాల సరిహద్దులను అతీతమైంది. కరుణ, సేవ, అందరినీ ప్రేమించడం వంటి ఆయన బోధనలు ప్రపంచ వ్యాప్తంగా ప్రజలకు మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయి."

"గత పదకొండేళ్లలో మన దేశంలో సామాజిక భద్రతా ఏర్పాట్లు విశేషంగా బలపడ్డాయి. ఈ రోజు దాదాపు 100 కోట్ల మంది దీని పరిధిలో ఉన్నారని చెప్పడానికి ఎంతగానో సంతోషిస్తున్నాను"

## యునెస్కో కాన్ఫరెన్స్ కు ఎంపిక

వరంగల్, నవంబర్ 20: వరంగల్ నగరంలోని 33వ డివిజన్ పెరుకవాడకు చెందిన రంగరాజు రోహిణి అంత ర్జాతీ య యునెస్కో కాన్ఫరెన్స్ కి ఎం పిక య్యారు. రోహిణి ప్రస్తుతం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్, సుభేదారి హనుమ కొండలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతు న్నా రు. వెనుక బడిన వర్గానికి చెందిన రోహిణి, అంతర్జాతీయ స్థాయిలో ఎంతో ప్రతిష్టా త్మకమైన 4వ అంతర్జాతీయ యునెస్కో మోడల్ ఎథిక్స్ ఆఫ్ న్యూరో టెక్నాలజీ కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు ఎంపిక కావడం మన తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణమని ధర్మపురి రాజగోవిందు, మండలపరిశరాములుఅన్నారు.

శుక్రవారం వారు మాట్లాడుతూ, ఈ కాన్ఫరెన్స్ 2025 డిసెంబర్ 12 నుండి 15 వంకు హాంకాంగ్ యునెస్కో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతుల మధ్య జరిగే ఈ ఎంపికలో మన భారతదేశం నుంచి అందులో అండర్ రైల్వే గేట్ వరంగల్ ప్రాంతం నుండి రోహిణి ఎంపిక కావడం విశేషం. ఆమె ప్రతిభకు, కృషికి ఇది అంతర్జాతీయ వేదికపై వచ్చిన గొప్ప గౌరవం. ఈ సందర్భంగా ధర్మపురి రాజాగోవిందు యునెస్కో తెలంగాణ స్టేట్ చాప్టర్ కోఆర్డినేటర్, మండల పరశురాములు భారత ప్రభుత్వ నేషనల్ యూత్ అవార్డ్ గ్రహీత, రోహిణికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ.. రోహిణిహాంకాంగ్ వెళ్లడానికి అవసరమైన విమాన ప్రయాణ వ్యయాలు భరించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు..

# ముదిరాజులకు అధిక సీట్లు కేటాయించాలి ..

నిజామాబాద్, నవంబర్ 21:స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులకు అన్ని రాజకీయ పార్టీలు అధిక సీట్లు కేటాయించాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పున్న రాజేశ్వర్ డిమాండ్ చేశారు.

శుక్రవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం జంగంపల్లిలో ముదిరాజుల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ, జనాభా ప్రాతిపాదికగా అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజుల రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి సహకరించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

కామారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గజ్జెల బిక్షపతి మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో మత్స్యకార సహకార సంఘాలను ప్రభుత్వం ఏర్పాటు చేసి, వాటిలో ముదిరాజులకు సభ్యత్వాలు కల్పించాలని కోరారు. ముదిరాజులను అ-ఆ నుంచి ఃఅ-ం కు మార్చి, ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా మత్స్యకారుల దినోత్సవం జరుపుకోవడం, అందులో ముదిరాజులకు ప్రత్యేక స్థానం ఉండడం అభినందనీయమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంద రమేష్ మాట్లాడుతూ.. కామారెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొన్న విధంగా బీసీలకు "మేమెంతో - మాకు అంతే" అనే విధంగా రిజర్వేషన్లు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను కోరారు. జంగంపల్లి ముదిరాజ్ అధ్యక్షులు సిద్దయ్య, రమేష్తో పాటు పెద్ద సంఖ్యలో ముదిరాజులు పాల్గొన్నారు.

# మంత్రి ఫరూక్‌కు వినతి పత్రం అందజేత..



నంద్యాల, నవంబర్ 20: నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని నూనెపల్లి ప్రాంతం 127 సంవత్సరాల క్రితం మున్సిపాలిటీలో చేరిందని, ఇది ఏమాత్రం అభివృద్ధి సాధించలేదని రాష్ట్ర మైనార్టీ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎం బాడీ ఫరూక్ ప్రత్యేక దృష్టి పెట్టి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కమిటీ కన్వీనర్ అడ్వకేట్ శంకరయ్య డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో నంద్యాలోని నూనెపల్లికు చెందిన వందలాది మంది నాయకులు, కార్యకర్తలు మంత్రిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఒకనాడు ఈ ప్రాంతం పారిశ్రామిక కేంద్రంగా కళకళలాడుతుండదన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి రావటం వల్ల అభివృద్ధి ఆగిపోయి మురికివాడుగా మారిపోయిందన్నారు.

ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలని మంత్రిని కోరారు. నంద్యాల మున్సిపాలిటీలో నూనెపల్లె ప్రాంతం 1896 సంవత్సరంలో విలీనమైందన్నారు. ఈ నూనె పల్లె ప్రాంతంలో 9 కౌన్సిల్ అవార్డులు ఉన్నాయన్నారు. పార్టీలో 50వేల జనాభా ఉందని.. రైల్వే ఓవర్ బ్రిడ్జి ఏర్పడడంతో ఈ ప్రాంతం మురికివాడ ప్రాంతముగా ఏర్పడిందని ఆరోపించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి పక్కన రోడ్డు, బవనాల శాఖ ఆధ్వర్యంలో కొత్త రోడ్డు వెయ్యాలన్నారు. పార్కు రీడింగ్ రూమ్ ఆటో ట్రాఫిక్ నియంత్రణకు కానిస్టేబుల్స్ ఇక్కడ నియమించాలని కోరారు. నూనెపల్లె వాటర్ ట్యాంక్ దగ్గర సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పబ్లిక్ మీటింగ్ ల కొరకు వేదికను ఏర్పాటు చేయాలని కోరారు.

కరెంట్ ఆఫీస్ దగ్గర శ్యామకాల్వో పై ఆర్ అండ్ బిడ్జి వెడల్పు చేయాలని కోరారు. అన్న క్యాంటీన్ దగ్గర ఎన్జీవో కాలనీకి వెళ్లే సెంటర్లో సిగ్నలైట్ ఏర్పాటు చేయాలని ప్రమాదాలు నివారించాలని కోరారు. నూనె పల్లె మార్కెట్ యార్డులోని పశువుల సంత ఈ ప్రాంతంలో ఉండటం వల్ల అధిక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పశువుల సంతను వేరే ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. నూనెపల్లి సెంటర్లో మున్సిపల్ కంపోస్టు ఎత్తివేయాలని కోరారు. దీనివల్ల ప్రయాణికులకు ప్రజలకు అనేక రోగాలు వస్తున్నాయని ఆరోపించారు.

ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని మంత్రిని కోరారు. మంత్రి మాట్లాడుతూ ఓ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంత సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో చంద్రమౌళీశ్వర రమణీయ గౌడ్ ధనుంజయతో పాటు తోట భూపాల్ బాల ఉసేనయ్య చెరుకు రామస్వామి ఇత్తా నారాయణ గౌడ్ సుధాకర్ పార్టులు రామ్మూర్తి బషీర్ శిల్పారామన్న తోట పెద్ద మద్దిలేటి నాగరత్నం బాబు లాయర్ జీవీ రమణ లాయర్ పి శ్రీనివాసులు పునీత్ బాల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించే విధంగా చర్యలు చేపట్టాలి.. పెద్దపల్లి డీఏవో శ్రీనివాస్



కరీంనగర్, నవంబర్ 21:భవిష్యత్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించే విధంగా చర్యలు చేపట్టాలని పెద్దపల్లి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భక్తి శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లిలో గల రైతువేదికలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో గల పలు పరిశోధన కేంద్రాల శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు,ఉద్యానవన శాఖ అధికారులతో అవగాహన సమావేశం నిర్వహిం చారు.

నూతన విత్తన బిల్లు-2025 ముసాయిదా పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. చర్చా గోష్ఠి ద్వారా కార్యక్రమానికి వచ్చిన భాగ స్వామ్యుల నుండి అభిప్రాయ సేకరణ తీసుకున్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు సలహాలు చేశారు. కూనారం వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ చంద్ర సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ సహా సంచాలకులు శ్రీనాథ్, శ్రీకాంతారావు, అంజని, కరీంనగర్ తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ హరి కృష్ణ, డాక్టర్ ఎం రాజేంద్ర ప్రసాద్, వ్యవసాయ పరిశోధన స్థానం, శాస్త్రవేత్త, కూనారం రైతు విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ చంద్ర, అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ సంపత్, విత్తన ధ్రువీకరణ సంస్థ, కరీంనగర్ సీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్ కిషోర్, మండల వ్యవసాయ అధికారులు, మండల ఉద్యానవన అధికారులు, సీడ్స్ మెన్ అసోసియేషన్ సభ్యులు రైతు ఉత్పత్తి దారుల సంఘం ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# క్రికెట్ జట్టుకు మహేష్ ఎంపిక



మక్తల్, నవంబర్ 21:మక్తల్ పట్టణానికి చెందిన మహేష్ అండర్-19 జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికయ్యారు. ఈమేరకు శుక్రవారం పుడమి ఫౌండేషన్ చైర్మన్ వెంకటపతి రాజు జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికైన మహే ష్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చిన్నప్పటి నుండి క్రికెట్ పై ఉన్న మక్కువతో క్రికెట్ లో అత్యున్నత ప్రతిభ కనబర చడంతో జిల్లా స్థాయి పోటీలో ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయి లో అండర్-19 క్రికెట్ పోటీల కు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

పట్టణంలోని స్కాలర్స్ జూనియర్ కాలేజీలో చదువుకుంటూ ప్రతిభను కనపరిచిన మహేష్ కు పుడమి ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. అట్టడుగు వర్గాల విద్యార్థులు విద్యారంగంతో పాటు క్రీడల్లో కూడా మంచి ప్రావీణ్యతను సాధించి అత్యున్నత స్థాయికి ఎదగాల న్నారు. మక్తల్ పట్టణానికి చెందిన మహేష్ దేశానికే ప్రాతినిధ్యం వహించాలని ఆయన ఆకాంక్షించారు. కష్టపడి మరింత ముందుకు వెళ్లాలని కోరారు. ఈ క్రమంలో మహేష్ కు పుడమి ఫౌండేషన్ వెన్నుదన్నుగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో పుడమి ఫౌండేషన్ ఈసీ మెంబర్ ప్యాట పవన్ కళ్యాణ్, కడెచూర్ ఆంజనేయులు, శ్రీను, ఎల్లలింగ, తదితరులు పాల్గొన్నారు.

# కంటి చూపుపై జాగ్రత్తలు అవసరం



అమరావతి, నవంబర్ 21: ఏలూరు అమినా పేటలో ఉన్న సురేష్ చంద్ర బహుగుణ పోలీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం నేత్ర సంరక్షణ, వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఏలూరు రేంజ్ ఐజీ జివిజి అశోక్ కుమార్, ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ, అన్ని అవయవాల కెల్లా కంటి చూపుకు ప్రాధాన్యత ఉందని, విద్యార్థి దశ నుంచే కంటి చూపు పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో అతిథి గా పాల్గొన్న ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ, కంటి సంరక్షణ కార్యక్రమాన్ని సానా సతీష్ ఫౌండేషన్ పోలీస్ స్కూల్లో నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరికి కంటి చూపు ఎంతో అవసరమన్నారు. జిల్లా ఎస్పీ 8వ తరగతి చదువుతుండగా తన యొక్క కంటి చూపును చూపించుకోవడం వలన అద్దాలు ఉపయోగించానని, దాని వలన చదువులో ఇబ్బంది కలగకుండా ఉందన్నారు. పోలీస్ స్కూల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు పేద మధ్య తరగతి వారు అని గ్రహించి సానా సతీష్ ఫౌండేషన్ వారి కోసం ఉచిత శిబిరం ఏర్పాటు చేశారన్నారు. విద్యార్థులు ముఖ్యంగా సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించాలని, మనిషి యొక్క ఆస్తి అంటేనే శరీర భాగాలని, కోట్లు సంపాదించిన శరీర భాగాలు పోతే అవి తిరిగి పొందలేమన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, సర్వేంద్రియానం నయనం ప్రధానం అని, కంటి చూపును కోల్పోతే ప్రపంచాన్ని ఏమీ చూడలేమని, ప్రపంచంలో ఉండే విశేషాలను గ్రహించలేరన్నారు. విద్యార్థి దశ నుంచి కంటి చూపు పై దృష్టి పెడితే ఇబ్బంది ఉండదన్నారు. సానా సతీష్ ఫౌండేషన్ ఇటు వంటి కార్యక్రమాన్ని జిల్లా లోని అన్ని విద్యా సంస్థలలో నిర్వహించడం అంటే ఎంతో అభినందించదగిన విషయమని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, ఆర్ఐ ఏఆర్ సతీష్, ఏలూరు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ స్రవంతి, ఆర్ఎస్ఐ నరేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు

# సాగర్ కాలువకు గండి

**–మాచర్ల..కారంచేడు మధ్య ఘటన**

**–20 గ్రామాల్లో ఆందోళన**

అమరావతి, నవంబర్ 21: బాపట్ల జిల్లా కారంచేడు -మాచర్ల మధ్య నాగార్జున సాగర్ కుడి కాలువ గట్టుకు గండి పడింది. కారంపూడి ఎస్కేప్ ఛానల్ వద్ద గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత గండి పడటంతో 20 గ్రామాల జనం కంగారెత్తిపోయారు.

ఈ కాలువకు గండితో నాగులేటి వాగులో నీరు పంవళ్లు తొక్కతోంది. ఈ వాగు దిగువ ప్రాంతాల ప్రజలు హుటాహుటిన గండి ప్రాంతానికి చేరుకున్నారు. ముంపు ముప్పు నుంచి తమ గ్రామాలను కాపాడుకునేందుకు శుక్రవారం ఉదయం నుంచి ఈ గండిని పూడ్చుతున్నారు. వీరుల తిరునాళ్లలో దుకాణాల్లోకి నీరు చేరింది. ఈ సమాచారంతో అధికారులు గండి ప్రాంతానికి చేరుకున్నారు .

కుడికాలువలో నీటిని నిలుపదల చేయాలని ప్రాజెక్టు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఈ కుడికాలువకు గండి పడడం ఇదే మొదటి సారి కాదు. ఎగువ ప్రాంతాల్లోని రైతులు నీళ్ల కోసం చిన్న చిన్న గండ్లు పెట్టడం మామూలేనని, అయితే ఈసారి భారీగా గండిపడి నాగులేటి వాగు లోకి నీరు చేరుతోంది.

# దివ్యాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

**–కలెక్టర్ సుమిత్ కుమార్**

తిరుపతి, నవంబర్ 21:దివ్యాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ప్రభుత్వం ఇస్తున్నదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఐరాల మండలంలోని అగ్ర గ్రామం జడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులు, వృద్ధులు సహాయ పరికరాల గుర్తింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే మురళీమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 20 నుంచి 25 రకాల దివ్యాంగులకు, వృద్ధులకు చెవి సమస్య ఉంటే హీరింగ్ ఎయిడ్స్ ఇవ్వడం లేకపోతే ఒక డివైస్ ఇవ్వడం, ఒక వీల్ చైర్ ఇవ్వడం, ఒక స్టిక్ ఇవ్వడం కూడా జిల్లాలో చేయడం, జరుగుతూ ఉందని తెలిపారు.

సుమారుగా 3600 మంది లబ్ధి పొందారు. రూ. 4 కోట్ల 50 లక్షల సబ్సిడీ మొత్తం ఫ్రీ ఆఫ్ కాస్ట్ తో కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చారు. ఈసారి కూడా ఈ కౌన్సిలింగ్ చిత్తూరు జిల్లాలో ఎనిమిది చోట్ల జరుగుతు న్నాయన్నారు. నిన్న కూడా కార్వేటి నగరంలో పూర్తి చేశారని, గ్రామంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. వృద్ధులకు దివ్యాంగులకు అవసరమైన సహాయ పరికరాలు గుర్తించి త్వరలో పంపిణీ చేయనున్నామని తెలిపారు. అనంతరం పూతలపట్టు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత మూడు రోజులుగా చిత్తూరు వారందరికీ కూడా సహాయం చేయడం అనేది భగవంతుడు మనకు కల్పించి నటువంటి గొప్ప వరం అని తెలిపారు చేస్తూ ఉంది.

గత సంవత్సరం దాదాపుగా నాలుగున్నర కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి చిత్తూరు జిల్లాలో ఉ



జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వం అంగవైకల్యం బారిన పడినటువంటి వారం దరికీ కూడా ఆత్మవిశ్వాసాన్ని పెంచడం కోసం వారికి అవసర మైన టువంటి పరికరాల్ని అందించుటకోసం సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్య క్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

దివ్యాంగులకు, వృద్ధులకు మనోధైర్యాన్ని నింపడం కోసం ప్రయత్నం చేస్తున్నారు.

దివ్యాం గులకు అందరికీ సేవ చేయడం ఇలాంటి సమాజంలో ఇలాంటి ఇబ్బందులు పడుతున్నటువంటి వారిని ఆదుకుంటే వారిలో కూడా దేవుని చూసుకుంటారు ఈ రోజు ప్రభుత్వం అనేది ప్రజల కోసం ముఖ్యంగా అందరితో సమానంగా బతకడం కోసం వారికి ఉన్నటువంటి అంగ వైకల్యం అనేది వారిలో మానసికంగా ఇబ్బం దులు కలగజేయకుండా వారిలో ఆత్మవిశ్వాసం దెబ్బతినకుండా సమాజంలో అందరితో సమానం బ్రతకడం కోసం ఇలాంటి కార్యక్రమాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు న్నటువంటి కొన్ని వేల మందికి వినికిడి యంత్రాలు గాని వీల్ చైర్లు గాని బ్యాటరీ సైకిల్ గాని సపోర్టింగ్ స్టిక్స్ గాని ఇంకా కంటి అద్దాలు గాని రకరకాల అయినటువంటి సమస్యలకి పరిష్కారాన్ని చూపించే పరిక రాలు అందించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ పీడీ విక్రమ్ కుమార్ రెడ్డి, ఆర్డీవో శ్రీనివాసులు, ఇతర ప్రజా ప్రతి నిధులు, కార్యదర్శి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాయ్ ఆదేశాల ప్రకారం బీఎఫ్ఎస్ఐ రంగ సంస్థలైన ఆర్బీఐ, సెబీ, పీఎఫ్ఆర్డీఏ నియంత్రిత సంస్థల్లో దశలవారీగా 1600 సిరీస్ అమలు తప్పనిసరి

న్యూఢిల్లీ, నవంబర్ 21: భారత టెలికాం నియంత్రణ సంస్థ (ట్రాయ్) ఇవాళ జారీ చేసిన ఆదేశాల ప్రకారం.. భారత రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ), సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ), పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ) నియంత్రిత సంస్థల కమ్యూనికేషన్ల కోసం '1600' నంబరింగ్ సిరీస్‌ను తప్పనిసరిగా అమలు చేసేందుకు తుది గడువును నిర్దేశించింది. వినియోగదారుడి నమ్మకాన్ని పెంపొందించి, స్పామ్‌ను నియంత్రించి, వాయిస్ కాల్స్ ద్వారా మోసపూరిత చర్యలను నిరోధించాలన్న లక్ష్యంతో ఈ ఆదేశాలు జారీ చేసింది.

ట్రాయ్ చొరవకు ప్రతిస్పందనగా బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా (బీఎఫ్ఎస్ ఐ) రంగం, ప్రభుత్వ సంస్థలకు కేటాయించటానికి టెలికమ్యూనికేషన్స్ విభాగం (డీఓటీ) 1600 నంబరింగ్ సిరీస్‌ను నిర్దేశించింది. ఈ సంస్థల ద్వారా వచ్చే సేవలు, లావాదేవీలకు సంబంధించిన కాల్స్‌ని ఇతర వాణిజ్య కమ్యూనికేషన్ల నుంచి ఇది వేరు చేస్తుంది. నియంత్రిత ఆర్థిక సంస్థల నుంచి వచ్చే చట్టబద్ధమైన కాల్స్‌ని పౌరులు గుర్తించేందుకు ఈ సిరీస్ ఉపయోగపడుతుంది.

టెలికాం సేవలందించే సంస్థలకు నంబరింగ్ కేటాయింపు తర్వాత, బీఎఫ్ఎస్ఐ రంగ సంస్థలు 1600 సిరీస్‌ను అమలు చేసేందుకు, ట్రాయ్ నిరంతరం టీఎస్పీలు, బీఎఫ్ఎస్ఐ సంస్థలతో చర్చలు జరిపింది. దీంతో సుమారు 485 సంస్థలు 1600 సిరీస్‌ను అమలు చేశాయి. మొత్తం 2800 కంటే ఎక్కువ నంబర్లను పొందాయి. నమ్మకమైన ఆర్థిక సంస్థల ముసుగులో మోసపూరిత, తప్పుదోవ పట్టించే కాల్స్ చేయుటాన్ని తగ్గించేందుకు.. సేవలు, లావాదేవీలకు సంబంధించిన కాల్స్ కోసం ప్రామాణిక 10 అంకెల నంబర్లను వినియోగిస్తున్న సంస్థలు కూడా 1600 సిరీస్ నంబర్‌కు మారేందుకు పరిమిత సమయం ఇచ్చి ప్రక్రియను పూర్తి చేయాలని వాటాదారులతో ట్రాయ్ జరిపిన సంప్రదింపుల ద్వారా నిర్ణయించింది. నియంత్రణ సంస్థల సంయుక్త కమిటీ (జేసీఓఆర్) సమావేశాల్లో జరిగిన చర్చల అనంతరం బీఎఫ్ఎస్ఐ రంగ నియంత్రణ సంస్థల నుంచి కాలపరిమితులకు సంబంధించిన అభిప్రాయాలను ట్రాయ్ తీసుకుంది.

# సేంద్రియ వ్యవసాయాన్ని పూర్తిగా సైన్స్ ఆధారిత ఉద్యమంగా మార్చడం మన లక్ష్యం: ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 21 :తమిళనాడులోని కోయంబత్తూరులో ఈ రోజు దక్షిణ భారత సేంద్రియ వ్యవసాయ సదస్సు-2025ను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించిన శ్రీ మోదీ... కోయంబత్తూరు పవిత్ర గడ్డపై మరుధమలై మురుగన్‌కు నమస్కరిస్తూ తన వ్యాఖ్యలను ప్రారంభించారు. కోయంబత్తూరు సంస్కృతి, కరుణ, సృజనాత్మకతకు నిలయంగా... దక్షిణ భారత పారిశ్రామిక శక్తికి కేంద్రంగా ఉందన్నారు. జాతీయ ఆర్థిక వ్యవస్థకు నగర వస్త్ర రంగం ప్రధానంగా దోహదపడుతోందని ఆయన స్పష్టం చేశారు. కోయంబత్తూరుకు చెందిన మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ సీ.పీ. రాధాకృష్ణన్ ఇప్పుడు భారత ఉపరాష్ట్రపతిగా దేశానికి మార్గనిర్దేశం చేస్తున్నందున ఈ నగరానికి మరింత గుర్తింపు లభించిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

సేంద్రియ వ్యవసాయం తన హృదయానికి చాలా దగ్గరగా ఉన్న అంశమన్న ప్రధానమంత్రి... దక్షిణ భారత సేంద్రియ వ్యవసాయ సదస్సును నిర్వహిస్తున్న తమిళనాడు రైతు సోదరీ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్న రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పరిశ్రమ భాగస్వాములు, అంకుర సంస్థలు, ఆవిష్కర్తలందరినీ ఆయన హృదయపూర్వకంగా అభినందించారు.

రాబోయే సంవత్సరాల్లో భారత వ్యవసాయ రంగంలో ప్రధాన పరివర్తనలను తాను ఊహించానని ప్రధానమంత్రి తెలిపారు. "భారత్ సేంద్రియ వ్యవసాయంలో ప్రపంచ కేంద్రంగా మారే మార్గంలో ఉంది" అని శ్రీ మోదీ ధ్రువీకరించారు. దేశంలో జీవవైవిధ్యం అభివృద్ధి చెందుతోందనీ... యువత ఇప్పుడు వ్యవసాయాన్ని ఆధునిక, విస్తరించదగిన అవకాశంగా చూస్తున్నారని ఆయన అన్నారు. ఈ మార్పు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత శక్తిమంతం చేస్తోందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.

గత పదకొండు సంవత్సరాలుగా మొత్తం వ్యవసాయ రంగంలో గణనీయ మార్పులు చోటుచేసుకున్నాయని శ్రీ మోదీ పేర్కొన్నారు. భారత వ్యవసాయ ఎగుమతులు దాదాపు రెట్టింపు అయ్యాయనీ, వ్యవసాయాన్ని ఆధునికీకరించడంలో రైతులకు మద్దతునివ్వడానికి ప్రభుత్వం అన్ని మార్గాలను అందుబాటులో ఉంచిందని ప్రధానమంత్రి తెలిపారు. కిసాన్ క్రెడిట్ కార్డు పథకం ద్వారా ఈ సంవత్సరం రైతులు రూ. 10 లక్షల కోట్లకు పైగా సహాయం పొందారని ఆయన పేర్కొన్నారు. ఏడు సంవత్సరాల కిందట పశు సంవర్ధక, మత్స్య రంగాలకూ కేసీసీ ప్రయోజనాలను విస్తరించినప్పటి నుంచి, ఈ రంగాలకు చెందిన వారూ దాని విస్తృత ప్రయోజనాలను పొందుతున్నారని శ్రీ మోదీ అన్నారు. జీవసంబంధ ఎరువులపై జీఎస్టీ తగ్గింపు నిర్ణయం రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చిందని ఆయన తెలిపారు.

కొద్దిసేపటి కిందట ఇదే వేదిక నుంచి 'ప్రధానమంత్రి-కిసాన్ సమ్మాన్ నిధి' 21వ విడత నిధులు రూ. 18,000 కోట్లను దేశ వ్యాప్తంగా రైతుల ఖాతాలకు బదిలీ చేశామని ప్రధానమంత్రి తెలిపారు. తమిళనాడులోని లక్షలాది మంది రైతుల ఖాతాల్లోకీ నిధులు జమ అయ్యాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు రూ. 4 లక్షల కోట్లు చిన్న, సన్నకారు రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా బదిలీ చేశామన్నారు. దీనివల్ల ఆ రైతులు వ్యవసాయ సంబంధిత అవసరాలను తీర్చుకో గలుగుతున్నారని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందిన కోట్లాది మంది రైతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

21వ శతాబ్దపు వ్యవసాయంలో సేంద్రియ వ్యవసాయం విస్తరణ అవసరమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. ఇటీవలి సంవత్సరాల్లో పెరుగుతున్న డిమాండ్ కారణంగా పొలాలు, వివిధ వ్యవసాయ సంబంధిత రంగాల్లో రసాయనాల వాడకం గణనీయంగా పెరిగిందని ఆయన అన్నారు. రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం భూ సారాన్ని తగ్గిస్తోందనీ, నేలలోని తేమనూ ప్రభావితం చేస్తోందని శ్రీ మోదీ పేర్కొన్నారు. ఈ కారణంగా ప్రతియేటా వ్యవసాయ ఖర్చులు పెరుగుతున్నాయని అన్నారు. పంటల వైవిధ్యీకరణ, సేంద్రియ వ్యవసాయం ఈ సమస్యకు చక్కని పరిష్కారమని ఆయన స్పష్టం చేశారు.

భూ సారాన్ని పునరుద్ధరించడానికి, పంటల్లో పోషక విలువలను పెంచడానికి దేశం సేంద్రియ వ్యవసాయ మార్గంలో ముందుకు సాగాలని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. ఇది ఒక దార్శనికత, అవసరం కూడా అని ఆయన అన్నారు. అప్పుడే భవిష్యత్ తరాల కోసం జీవవైవిధ్యాన్ని మనం కాపాడుకోగలమన్నారు. వాతావరణ మార్పులను, వాతావరణంలో హెచ్చుతగ్గులను ఎదుర్కోవడానికి, మన నేలను ఆరోగ్యంగా ఉంచడానికి, హానికరమైన రసాయనాల నుంచి ప్రజలను రక్షించడానికి సేంద్రియ వ్యవసాయం మనకు సహాయపడుతుందని ప్రధానమంత్రి తెలిపారు. ఈ ముఖ్యమైన లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో నేటి కార్యక్రమం ముఖ్యమైన పాత్ర పోషించనుందని ఆయన అన్నారు.

భారత ప్రభుత్వం రైతులను సేంద్రియ వ్యవసాయం దిశగా చురుగ్గా ప్రోత్సహిస్తోందని శ్రీ మోదీ స్పష్టం చేశారు. ఒక సంవత్సరం కిందట కేంద్ర ప్రభుత్వం జాతీయ సేంద్రియ వ్యవసాయ మిషన్‌ను ప్రారంభించిందనీ, ఇది ఇప్పటికే లక్షలాది మంది రైతులను అనుసంధానించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమ సానుకూల ప్రభావం దక్షిణ భారతమంతటా ప్రత్యేకంగా కనిపిస్తోందన్నారు. తమిళనాడులోనే దాదాపు 35,000 హెక్టార్ల భూమిలో ఇప్పుడు సేంద్రియ వ్యవసాయం జరుగుతున్నదని ప్రధానమంత్రి తెలిపారు. "సేంద్రియ వ్యవసాయం... స్వదేశీ భావన... అంటే భారత్ సొంత ఆలోచన - ఇది వేరే ప్రాంతాల నుంచి దిగుమతి కాలేదు ఇది భారత సంప్రదాయంతో ముడిపడినది, మన పర్యావరణానికి అనుకూలమైనది" అని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. దక్షిణ భారతంలోని రైతులు పంచగవ్య, జీవామృతం, బీజామృతం, మల్చింగ్ వంటి సాంప్రదాయిక సేంద్రియ వ్యవసాయ పద్ధతులను నిరంతరం అవలంబిస్తున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ పద్ధతులు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయనీ, పంటలను రసాయన రహితంగా ఉంచుతాయని, ఇన్‌పుట్ ఖర్చులనూ తగ్గిస్తాయని శ్రీ మోదీ వివరించారు.

శ్రీ అన్నా - చిరు ధాన్యాల సాగును సేంద్రియ వ్యవసాయంతో అనుసంధానించడం... భూమి తల్లిని రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. తమిళనాడులో మురుగన్ దేవుడికి తేనె, శ్రీ అన్నాతో చేసిన 'తేనుమ్ తినై మావుమ్' వంటకాన్ని నైవేద్యంగా పెడతారని ఆయన ప్రస్తావించారు. తమిళ ప్రాంతాల్లో కంబు, సమాయ్... కేరళ, కర్ణాటకల్లో రాగులు... తెలుగు రాష్ట్రాల్లో సజ్జ, జొన్న వంటి చిరు ధాన్యాలు తరతరాలుగా సాంప్రదాయిక ఆహారంలో భాగంగా ఉన్నాయని శ్రీ మోదీ తెలిపారు.

ఈ సూపర్‌ఫుడ్‌ను ప్రపంచ మార్కెట్లకు తీసుకెళ్లడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని శ్రీ మోదీ స్పష్టం చేశారు. సేంద్రియ, రసాయన రహిత వ్యవసాయం వాటి అంతర్జాతీయ పరిధిని విస్తరించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. ఈ శిఖరాగ్ర సమావేశంలో అటువంటి ప్రయత్నాలపై తప్పనిసరిగా చర్చించాలని ఆయన అభిప్రాయపడ్డారు.

ఒకే పంటను సాగు చేయడం కంటే బహుళ పంటల సాగును ప్రోత్సహించాలనే తన విజ్ఞప్తిని పునరుద్ఘాటిస్తూ... దక్షిణ భారతంలోని అనేక ప్రాంతాలు ఈ విషయంలో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని ప్రధానమంత్రి అంగీకరించారు. కేరళ, కర్ణాటకలోని కొండ ప్రాంతాలు బహుళ పంటల వ్యవసాయానికి ఉదాహరణగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఒకే పొలంలో కొబ్బరి, వక్కలు, పండ్ల మొక్కలు పండిస్తూ, కింద సుగంధ ద్రవ్యాలు, నల్ల మిరియాలు పండిస్తున్నారని శ్రీ మోదీ తెలిపారు. చిన్న భూముల్లో ఇటువంటి సమగ్ర సాగు... సేంద్రియ వ్యవసాయ ప్రధాన తత్వాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యవసాయ నమూనాను దేశ వ్యాప్తంగా ప్రోత్సహించాలని ప్రధానమంత్రి పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఈ పద్ధతులను ఎలా అమలు చేయవచ్చో పరిశీలించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

దక్షిణ భారతం వ్యవసాయానికి విశ్వవిద్యాలయం వంటిదని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ఈ ప్రాంతం ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన ఆనకట్టలకు నిలయంగా ఉందనీ, కళింగరాయణ కాలువను 13వ శతాబ్దంలో ఇక్కడ నిర్మించారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని ఆలయ చెరువులు వికేంద్రీకృత నీటి సంరక్షణ వ్యవస్థలకు నమూనాలుగా మారాయని ఆయన తెలిపారు. వేల సంవత్సరాల కిందట వ్యవసాయం కోసం నది నీటిని నియంత్రించడం ద్వారా ఈ భూమి శాస్త్రీయ నీటి ఇంజనీరింగ్‌కు మార్గదర్శకంగా నిలిచిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. సేంద్రియ వ్యవసాయంలో దేశానికి, ప్రపంచానికి నాయకత్వం ఈ ప్రాంతం నుంచే ఉద్భవిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

అభివృద్ధి చెందిన భారత్ దార్శనికత కోసం భవిష్యత్ వ్యవసాయ వ్యవస్థను నిర్మించడానికి సమష్టి కృషి అవసరమన్న ప్రధానమంత్రి... "ఒక ఎకరం, ఒక సీజన్" విధానం ద్వారా రైతులు ఒక సీజన్‌లో ఒక ఎకరం పంటను సేంద్రియ వ్యవసాయం ద్వారా సాగు చేస్తూ, గమనించిన ఫలితాల ఆధారంగా ముందుకు సాగాలని కోరారు. సేంద్రియ వ్యవసాయాన్ని వ్యవసాయ పాఠ్యాంశాల్లో ఒక ప్రధాన భాగంగా చేయాలనీ, రైతుల పొలాలను ప్రత్యక్ష ప్రయోగశాలలుగా పరిగణించాలని ఆయన శాస్త్రవేత్తలు, పరిశోధనా సంస్థలకు విజ్ఞప్తి చేశారు. "సేంద్రియ వ్యవసాయాన్ని పూర్తిగా సైన్స్ ఆధారిత ఉద్యమంగా మార్చడం మన లక్ష్యం" అని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

ఈ ప్రచారంలో రాష్ట్ర ప్రభుత్వాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు కీలక పాత్ర పోషించాలని శ్రీ మోదీ సూచించారు. గత కొన్ని సంవత్సరాలుగా దేశంలో 10,000 ఎఫ్‌పీవోలు ఏర్పాటయినట్లు ఆయన పేర్కొన్నారు. వాటి మద్దతుతో చిన్న, సన్నకారు రైతుల సంఘాలను ఏర్పాటు చేయవచ్చు... శుభ్రపరచడం, ప్యాకేజింగ్, ప్రాసెసింగ్ కోసం సదుపాయాలను పొందవచ్చు... ఇ-నామ్ వంటి ఆన్‌లైన్ మార్కెట్‌లతో నేరుగా రైతులను అనుసంధానించవచ్చని ఆయన వివరించారు.


ఆహ్వానం

cohance lifesciences సౌజన్యం

మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ నిర్వహణా సారథ్యం

జిల్లా యంత్రాంగం సహకారం

జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు 2025

కవులు రచయితలు కళాకారులు కార్టూనిస్టుల ఆత్మీయ సమ్మేళనం

ముఖ్యఅతిథులు

శ్రీ కందుల దుర్గేష్ గారు
ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక శాఖామాత్యులు

శ్రీ మండలి బుద్ధప్రసాద్ గారు
అవనిగడ్డ శాసనసభ్యులు, తెలుగు భాషోద్యమ సారధి

డా॥ లక్ష్మీశ ఐఎఎస్ గారు
ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ & మేజిస్ట్రేట్

గౌరవ అతిథి

శ్రీ రేగుళ్ళ మల్లికార్జునరావు గారు
సీఈవో-ఏపీ సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి

కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు
ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి గారు, డా॥ పాపినేని శివశంకర్ గారు
పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ ఉపకులపతి ఆచార్య డి.మునిరత్నం నాయుడు గారు
ఆంధ్రప్రదేశ్ తెలుగు & సంస్కృత అకాడమీ అధ్యక్షులు శ్రీ ఆర్.డి.విల్సన్ @శరత్ చంద్ర గారు
సుప్రసిద్ధ సాహితీ విమర్శకులు శ్రీ జి.లక్ష్మీనరసయ్య గారు అతిథులుగా హాజరవుతారు.

నవంబరు 22, 23 తేదీలు శని, ఆదివారాలు తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం, విజయవాడ

మొదటి రోజు
22-11-2025 శనివారం
సాయంత్రం 3.00 గంటలకు

రెండవ సభ

సభాధ్యక్షులు
గౌ॥ కళారత్న శ్రీ బిక్కి కృష్ణ
నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు

ముఖ్య అతిథులు
గౌ॥ గజల్ మాస్ట్రో డా॥ గజల్ శ్రీనివాస్
ట్రిపుల్ గిన్నీస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత

గౌ॥ ఆచార్య డి. మునిరత్నం నాయుడు
పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ ఉపకులపతి
రాజమహేంద్రవరం

విశిష్ట అతిథి
గౌ॥ ఆర్.డి.విల్సన్ @ శరత్ చంద్ర
ఏపీ తెలుగు & సంస్కృత అకాడమీ అధ్యక్షులు

వక్తలు
డా॥ జి.వి.పూర్ణచంద్
ప్రధాన కార్యదర్శి, కృష్ణాజిల్లా రచయితల సంఘం
గౌ॥ డా॥ జెల్ది విద్యాధరరావు, ఐ.ఆర్.ఎస్
సుప్రసిద్ధ కవి, విమలసాహితి వ్యవస్థాపకులు
గౌ॥ డా॥ రావి రంగారావు
వ్యవస్థాపకులు-అమరావతి సాహితీ మిత్రులు
గౌ॥ తూమాటి సంజీవరావు
చెన్నపురి తెలుగు అకాడమీ మేనేజింగ్ ట్రస్టీ

# మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల నవంబర్ 21: జిల్లాలోని మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేకతలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్ లో జిల్లా మత్స్యశాఖ వారి ఆధ్వర్యంలో




ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. నంద్యాల వ్యవసాయ అనుబంధ శాఖల పైన ఆధారపడిన జిల్లా మన జిల్లాలో ఎక్కువగా హార్టికల్చర్, లైవ్ స్టాకు, అగ్రికల్చర్ తర్వాత ఆక్వారంగం ద్వారా జిల్లాకు జీడీపీ ఎక్కువగా వస్తుందన్నారు.

జిల్లాలో 65వేల మెట్రిక్ టన్నుల చావల ఉత్పత్తి ఉందన్నారు. ఈ ఏడాది 80 వేల మెట్రిక్ టన్నులకు పెంచాలన్న ఆలోచనతో జిల్లా యంత్రాంగం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. జిల్లాలో 330 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు ఉన్నాయని.. కానీ 110 ట్యాంకులలోనే చేపల పెంపకం జరుగుతోందని చేపల పెంపకం రిజర్వాయర్లు చెరువుల ద్వారా పెంచితే మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి పెరిగి జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని.. ఆ దిశగా చెరువులలో మరింత చేపల పెంపకం చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు.

జిల్లాలోని ఫిష్ నర్సరీస్ ని అభివృద్ధి చేశారని వచ్చే సంవత్సరానికి మరింత అభివృద్ధి చేసి జిల్లాకు కావలసిన చేపపిల్ల ఉత్పత్తిని మన జిల్లాలోనే జరిగి మత్స్యకారులందరికీ అందించారన్నారు. మత్స్యకారులు సొసైటీలో సభ్యత్వం కావాలంటే ఐదు స్కిల్స్ ఉండాలని ఈ ఐదు స్కిల్స్ కు సంబంధించిన శిక్షణ కూడా ఫిసిరిస్ డిపార్ట్మెంట్ ద్వారా అందించి ఎక్కువ మందికి జీవనోపాధి కల్పించి వారి జీవితాలలో వెలుగులు నింపడం జరుగుతుందన్నారు. ఈ విధంగా జిల్లా యంత్రాంగం తరఫునుంచి అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నారని వివరించారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒకరైన విద్యావంతులు ఉండాలని ప్రతి కుటుంబం ఉన్నత జీవన ప్రమాణాలతో గడపాలనుకుంటే మన కులవృత్తినే మన సంప్రదాయ వృత్తి అనుకొని ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు. మన కులవృత్తులను పాటిస్తూనే మన పిల్లలను చదువు వైపు ప్రేరేపించాలన్నారు.

ప్రతి కుటుంబంలో ఒకరైనా చదువుకున్న వ్యక్తి ఉంటే ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెంది ఆ కుటుంబం యొక్క రూపురేఖలు మారుతాయన్నారు. మత్స్యకారుల కోరిక మేరకు జిల్లాలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కోస్టల్ వారికి ఇచ్చిన బెనిఫిట్స్ అన్ని కూడా మన జిల్లాలో ఇచ్చేందుకు ఇక్కడి పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 50 సంవత్సరాలు పూర్తయిన మత్స్యకారులకు పెన్షన్లు ఇచ్చేందుకు ప్రభుత్వ నియమ నిబంధనలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. చేపల్లో ఉన్నటువంటి ఆరోగ్యకరమైన ప్రోటీన్లు ఎక్కడ దొరకవన్నారు. మనుష్యుల్లో తెలివితేటలు, పిల్లల మెదడు చురుకుగా పనిచేయాలంటే, ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ చేపలు తినాలన్నారు.

# గీత వృత్తిదారులకు కాటమయ్య రక్షణ కిట్లు ఇవ్వాలి : లింగస్వామి గౌడ్

నల్గొండ, నవంబర్ 21: కల్లుగీత వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కిట్లు ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం మునుగోడు మండల కార్యదర్శి వేముల లింగస్వామి గౌడ్ అన్నారు. ఈ నెల 28న జరగనున్న గీతన్నల రణభేరి కరపత్రాన్ని మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కల్లుగీత కార్మికులకు రూ.4 వేలు పింఛన్, ఎక్స్గ్రేషియా రూ.10 లక్షలకు పెంచాలన్నారు. పెండింగ్లో ఉన్న గీత కార్మికుల ఎక్స్గ్రేషియా డబ్బులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

భర్త చనిపోయిన గీత కార్మికుడి భార్యకు వెంటనే పింఛన్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 28న సూర్యాపేటలో నిర్వహించే గీతన్నల రణభేరికి గీత కార్మికులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, వి.ముత్యాలు, అయితగోని మల్లేష్ గౌడ్, బొడ్డు పెద్ద చంద్రమౌళి గౌడ్, కాట్నం అంజయ్య గౌడ్, వేముల వెంకన్న గౌడ్, సీహెచ్ భిక్షం, సైదులు, యాదయ్య పాల్గొన్నారు.

# ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ



హైదరాబాద్, నవంబర్ 21:విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హెల్త్ సూపర్వైజర్ రోజా సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం గర్రెపల్లి పీ హెచ్ సీ డాక్టర్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ రోజా మాట్లాడుతూ మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును చెడగొట్టే విధంగా ప్రభావం చూపుతాయని, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.

మత్తుపదార్థాల వల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. ఒక్కసారి అలవాటు పడితే చదువు, జీవిత లక్ష్యాలపై ప్రభావం చూపుతోందని విద్యార్థులకు వివరించారు. పాఠశాల విద్యార్థులు ఈ అవగాహన కార్యక్రమంలో చురుకుగా పాల్గొని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

సమాజం అభివృద్ధి కోసం విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలని, ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించనున్నట్టు పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, ఎంఎల్ఎచ్పీ దివ్య, ఏఎన్ఎం రమాదేవి, ఆశ కార్యకర్తలు ఎన్ సుజాత, ఎన్ కోమల విద్యార్థులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ సాకారం కావాలంటే స్థానిక ఆర్థిక వ్యవస్థను శక్తిమంతం చేయాలి: ప్రధాని

న్యూఢిల్లీ, నవంబర్ 21: ఆంధ్రప్రదేశ్‌లోని పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంత్యుత్సవాల సందర్భంగా భక్తకోటిని ఉద్దేశించి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు ప్రసంగించారు. 'సాయిరాం' అంటూ ప్రసంగాన్ని మొదలుపెట్టిన ప్రధానమంత్రి.. ఈ పవిత్ర పుట్టపర్తి క్షేత్రంలో భక్తులందరి నడుమ ఉండడం ఒక భావోద్వేగభరిత, ఆధ్యాత్మిక అనుభవమని పేర్కొన్నారు. కొద్దిసేపటి కిందటే బాబా సమాధి వద్ద పుష్పాంజలి ఘటించే అవకాశం తనకు దక్కిందన్నారు. బాబా పాదాలకు నమస్కరించి, ఆయన ఆశీస్సు లను పొందినట్లు చెప్పారు. బాబా ఆశీస్సులు ఎప్పుడు అందించినా మనసు భావోద్వేగానికి లోనవు తుందని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు.

శ్రీ సత్యసాయి బాబా శతజయంతి సంవత్సరం ఈ తరానికి ఒక వేడుక మాత్రమే కాదని, దైవాశీర్వాదమని శ్రీ మోదీ అన్నారు. బాబా ఇప్పుడు భౌతికంగా మన మధ్య లేకపోయినా.. ఆయన బోధనలు, ప్రేమ, సేవా స్ఫూర్తి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మందికి మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈ కొత్త వెలుగు, మార్గనిర్దేశం, సంకల్పంతో.. 140కి పైగా దేశాల్లో లెక్కకు మిక్కిలి భక్తులు జీవితంలో ముందుకు సాగుతున్నారని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.

వసుధైక కుటుంబమన్న ఆదర్శానికి శ్రీ సత్య సాయిబాబా జీవితం సజీవ ఉదాహరణగా అభివర్ణించిన ప్రధానమంత్రి.. "అందుకే ఈ శత జయంతి సంవత్సరం విశ్వవ్యాప్త ప్రేమ, శాంతి, సేవా పర్వంగా మారింది" అని వ్యాఖ్యానించారు. బాబా సేవా పరంపరను ప్రతిబింబించేలా ఈ సందర్భంగా రూ. 100 స్మారక నాణేన్నీ, తపాలా బిళ్ళనీ విడుదల చేయడం ఈ ప్రభుత్వం చేసుకున్న అదృష్టమన్నారు. భక్తులకు, తోటి వలంటీర్లకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న బాబా అనుచరులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

"సేవే భారతీయ నాగరికతకు మూలం" అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. భారత్‌లోని వివిధ ఆధ్యాత్మిక, తాత్విక సంప్రదాయాలన్నింటికీ సేవే అంతిమ గమ్యమని స్పష్టం చేశారు. భక్తి, జ్ఞానం, కర్మ... ఏ మార్గంలో నడిచినా సరే, అవన్నీ సేవతో అనుసంధానమయ్యే ఉంటాయి. "సమస్త జీవరాశుల్లో కొలువై ఉన్న దైవానికి సేవ లేకుండా భక్తికి అర్థం లేదు. ఇతరుల పట్ల కారుణ్య భావాన్ని మేల్కొల్పలేనిది జ్ఞానం ఎలా అవుతుంది.. తన పనిని సమాజ సేవగా సమర్పించే స్ఫూర్తి లేకపోతే అది కర్మ ఎలా అవుతుంది" అని ఆయన ప్రశ్నించారు. "సేవా పరమో ధర్మః- ఎన్నో మార్పులు, సవాళ్ల నడుమ శతాబ్దాలుగా భారత్‌ను సుస్థిరంగా నిలిపిన భావన ఇదే. ఇది మన నాగరికతకు అంతర్గత బలాన్నిస్తోంది" అని శ్రీ మోదీ పేర్కొన్నారు. ఎందరో గొప్ప సాధువులు, సంస్కర్తలు తమ కాలానికి అనుగుణంగా.. కాలాతీతమైన ఈ సందేశాన్ని ముందుకు తీసుకెళ్లారని వ్యాఖ్యానించారు. సేవే మానవ జీవన కేంద్రంగా శ్రీ సత్య సాయిబాబా చూశారని ప్రధానమంత్రి కొనియాడారు. "అందరినీ ప్రేమించండి, అందరినీ సేవించండి" అన్న బాబా మాటలను గుర్తు చేసిన ఆయన.. బాబా దృష్టిలో ప్రేమకు ఆచరణ రూపమే సేవ అని స్పష్టం చేశారు. విద్య, ఆరోగ్య రక్షణ, గ్రామీణాభివృద్ధి, ఇంకా అనేక ఇతర రంగాల్లో ఉన్న బాబా సంస్థలు ఈ తాత్వికతకు సజీవ నిదర్శనమని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ఆధ్యాత్మికత, సేవ రెండూ వేర్వేరు కావనీ- అవి ఒకే సత్యానికి భిన్నమైన వ్యక్తీకరణలుగా ఈ సంస్థలు చాటుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. భౌతికంగా వారిక్కడే ఉన్నప్పుడు ప్రజలకు స్ఫూర్తినివ్వడం అసాధారణమేమీ కాదనీ, అయితే బాబా భౌతికంగా ఇక్కడ లేనప్పటికీ ఆయన సంస్థల సేవా కార్యకలాపాలు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయని శ్రీ మోదీ చెప్పారు. నిజమైన మహనీయుల ప్రభావం కాలం గడిచిన కొద్దీ తగ్గిపోదనీ, నిజానికి అది రోజురోజుకూ మరింత పెరుగుతుందనడానికి ఇదే నిదర్శనమనీ ఆయన వ్యాఖ్యానించారు.

శ్రీ సత్య సాయిబాబా సందేశం ఎప్పుడూ పుస్తకాలకు, ఉపన్యాసాలకు, ఆశ్రమ సరిహద్దులకు పరిమితం కాలేదనీ.. ఆయన బోధనల ప్రభావం ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోందని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. నగరాల నుంచి మారుమూల గ్రామాల వరకు, పాఠశాలల నుంచి గిరిజనావాసాల వరకు.. దేశవ్యాప్తంగా సంస్కృతి, విద్య, వైద్య సేవల అద్భుత వాహిని ప్రవహిస్తోందన్నారు. లక్షలాది మంది బాబా అనుచరులు నిస్వార్థంగా ఈ పనిలో నిమగ్నమై ఉన్నారని ప్రశంసించారు. 'మానవ సేవే మాధవ సేవ' భావనే బాబా భక్తులకు అత్యున్నత ఆదర్శమని ఆయన స్పష్టం చేశారు. కరుణ, కర్తవ్యం, క్రమశిక్షణ, జీవన తాత్వికతా సారం వంటి అనేక భావనలను బాబా బోధించారని ప్రధాన మంత్రి చెప్పారు. 'ఎప్పుడూ సాయమే అందించు, ఎన్నడూ నొప్పించకు', 'తక్కువ మాట్లాడు, ఎక్కువ పనిచేయి'... అన్న బాబా మార్గదర్శక సూత్రాలను ఆయన గుర్తు చేశారు. శ్రీ సత్యసాయి బాబా ప్రవచించిన ఆ జీవన మంత్రాలు అందరి హృదయాల్లో నేటికీ ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయని స్పష్టం చేశారు.

ఆధ్యాత్మికతను- సమాజం, ప్రజా సంక్షేమం కోసం శ్రీ సత్య సాయిబాబా ఉపయోగించారన్న ప్రధానమంత్రి.. నిస్వార్థ సేవ, వ్యక్తిత్వ నిర్మాణం, విలువలతో కూడిన విద్యతోనే ఇది సాధ్యపడిందన్నారు. బాబా ఏ సిద్ధాంతాన్నీ, భావజాలాన్నీ ప్రజలపై రుద్దలేదనీ.. పేదలకు సాయమందించేందుకు, వారి బాధలను తగ్గించేందుకు కృషి చేశారని ఆయన స్పష్టం చేశారు. గుజరాత్ భూకంపం అనంతరం బాబా సేవా దళ్ సహాయక చర్యల్లో ముందుండి నడిచిందని శ్రీ మోదీ గుర్తు చేసుకున్నారు. ఆయన అనుచరులు చాలా రోజులు పూర్తి అంకితభావంతో పనిచేశారు. బాధిత కుటుంబాలకు సాయమందించడంలో, అత్యవసర సామగ్రిని అందించడంలో, మానసిక చేయూతనివ్వడంలోనూ విశేషంగా కృషి చేశారు.

ఎవరినైనా ఒక్కసారి కలిస్తే మన హృదయం కరుగుతోందంటే... జీవన దశను మారుస్తోందంటే.. అది ఆ వ్యక్తి గొప్పతనానికి నిదర్శనమని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. బాబా సందేశంతో తమ జీవితాల్లో గొప్ప మార్పును పొందిన వ్యక్తులు ఈ వేడుకలో పాల్గొన్న వారిలో కూడా అనేకులు ఉన్నారన్నారు.

శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు, దాని అనుబంధ సంస్థలు శ్రీ సత్యసాయి బాబా స్ఫూర్తితో వ్యవస్థీకృతమైన, సంస్థాగతమైన, స్థిరమైన పద్ధతిలో సేవలు అందిస్తున్నాయని, ఇది ఆచరణాత్మక విధానానికి ఇది ఉదాహరణగా మారిందని శ్రీ మోదీ సంతృప్తి వ్యక్తం చేశారు. నీరు, గృహ నిర్మాణం, పోషకాహారం, విపత్తు సాయం, స్వచ్ఛ ఇంధనం లాంటి రంగాల్లో విశేషమైన కృషి చేస్తోందని కొనియాడారు. ట్రస్టు చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను ప్రధాన మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాయలసీమలో తాగునీటి కొరతను తీర్చేందుకు 3,000 కి.మీ పైగా పైపులైన్లను వేసింది. ఒడిశాలో వరద బాధిత కుటుంబాల కోసం 1,000 ఇళ్లను నిర్మించింది. పేదలు కోసం బిల్లింగ్ కౌంటర్లు లేని ఆసుపత్రులను నిర్వహిస్తోంది. ఉచితంగా చికిత్స అందిస్తున్నప్పటికీ.. రోగులకు, వారి కుటుంబాలకు ఇక్కడ ఎలాంటి అసౌకర్యం కలగదని ఆయన అన్నారు. బాలికలకు విద్యను, భద్రమైన భవిష్యత్తును అందించడానికి.. వారి పేరు మీద ఈ రోజు 20,000కు పైగా సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను తెరిచారని ప్రధాని వెల్లడించారు.

బాలికలకు విద్యను, ఉజ్వలమైన భవిష్యత్తును అందించేందుకు పదేళ్ల కిందట భారత ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజనను ప్రారంభించిందని తెలియజేశారు. మన దేశంలోని అమ్మాయిలకు అత్యధికంగా 8.2 శాతం వడ్డీ రేటును అందించే కొన్ని పథకాల్లో ఇది కూడా ఒకటని శ్రీ మోదీ పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 4 కోట్లకు పైగా ఖాతాలను తెరిచారని, వీటిలో ఇప్పటివరకు దాదాపుగా రూ.3.25 లక్షల కోట్లకు పైగా మొత్తాన్ని పొదుపు చేశారని ఆయన వెల్లడించారు. ఇక్కడ 20,000 సుకన్య సమృద్ధి ఖాతాలను తెరిచిన శ్రీ సత్య సాయి కుటుంబాన్ని ప్రధానమంత్రి ప్రశంసించారు. తన నియోజక వర్గం వారణాసి గురించి ప్రస్తావిస్తూ.. గతేడాది ఫిబ్రవరిలో 27,000 సుకన్య సమృద్ధి ఖాతాలను తెరిచామని, ప్రతి ఖాతాలోనూ రూ.300 జమ చేసినట్లు వివరించారు. అమ్మాయిలకు విద్యను, ఉజ్వలమైన భవిష్యత్తును అందించడంలో సుకన్య సమృద్ధి యోజన గణనీయమైన పాత్ర పోషిస్తుందని హామీ ఇచ్చారు.

గడచిన పదకొండేళ్లలో ప్రారంభించిన వివిధ పథకాలు ప్రజల సామాజిక భద్రతా విధానాన్ని గణనీయంగా బలోపేతం చేశాయని ప్రధానమంత్రి అన్నారు. సామాజిక భద్రత పరిధిలోకి వస్తున్న పేదలు, అణగారిన వర్గాలను వేగంగా తీసుకు వస్తున్నారని ఆయన వివరించారు. 2014లో కేవలం 25 కోట్ల మందికి మాత్రమే ఈ ప్రయోజనాలు దక్కితే.. ఇప్పుడు ఆ సంఖ్య 100 కోట్లకు చేరుకుంది. భారత్‌లో అమలు చేస్తున్న సంక్షేమ, సామాజిక భద్రతా పథకాల గురించి అంతర్జాతీయ స్థాయిలో చర్చిస్తున్నారని శ్రీ మోదీ తెలియజేశారు.

ఈ రోజు ట్రస్టు ద్వారా పేద వ్యవసాయ కుటుంబాలకు 100 ఆవులను అందించిన గోదాన కార్యక్రమంలో పాల్గొనే అవకాశం తనకు లభించిందని శ్రీ మోదీ అన్నారు. భారతీయ సంప్రదాయంలో ఆవును జీవితానికి, సంక్షేమానికి, కరుణకు ప్రతీకగా భావిస్తామని వివరించారు. ఈ

# బాకు నగరంలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించిన కేంద్ర కమ్యూనికేషన్ సహాయమంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని

న్యూఢిల్లీ, నవంబర్ 21:బాకులోని ప్రవాస భారతీయులను ఉద్దేశించి కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సోమవారం సాయంత్రం ప్రసంగించారు. అంతర్జాతీయ చమురు, గ్యాస్, ఆతిథ్యం, వస్తు వాణిజ్య రంగాల నిపుణులు, 380 మంది విశ్వవిద్యాలయ విద్యార్థులు సహా 1000 మందికి పైగా వ్యక్తులు ఉత్సాహకంగా సమావేశమవటాన్ని అభినందిస్తూ, వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

సమాజ ఐక్యతను ప్రతిబింబిస్తూ, ఇండియన్ అజర్‌బైజాన్ అసోసియేషన్, ది అజర్‌బైజాన్ తెలుగు అసోసియేషన్, ది బాకు తమిళ్ సంఘం, అజర్‌బైజన్ ఇండియన్ స్టూడెంట్స్ అసోసియేషన్ వంటి సంఘాల ఏర్పాటును కేంద్ర సహాయ మంత్రి ప్రశంసించారు. మాతృభూమికి వేల మైళ్ల దూరంలో ఉన్నప్పటికీ దేశ వారసత్వంతో బలమైన అనుబంధం కలిగి.. ఆధునికమైన, దృఢమైన, ఆకాంక్షాత్మక భారత్‌కు ప్రతీకగా ఈ సమావేశం నిలుస్తుందన్నారు.

భారత్‌లో మారుతున్న పరిస్థితులను ప్రస్తావిస్తూ.. డిజిటల్ ఆవిష్కరణ, పునరుత్పాదక శక్తి, అంతరిక్ష పరిశోధనలు, ఆర్థిక చైతన్యం వంటి అంశాల్లో దేశ ప్రగతిని వివరించారు. భారత్ ప్రయాణంలో ప్రవాస భారతీయులు అంతర్గతంగా ఉంటారని, వారి విజయాలు ప్రపంచ స్థాయిలో భారత్ స్థానాన్ని పెంచుతాయని, వారి పెట్టుబడులు అవకాశాలను కల్పిస్తాయని, వారి పిల్లలు దేశాల సంస్కృతుల మధ్య భవిష్యత్ వారధులుగా ఉంటారని తెలిపారు.గయువతను ఉద్దేశించి మాట్లాడిన కేంద్ర సహాయ మంత్రి.. ప్రాచీన భారత మేధస్సును ఆధునిక భిన్న సంస్కృతుల ఆలోచనలతో జోడించి, తమ ద్వంద్వ గుర్తింపును గర్వంగా స్వీకరించాలన్నారు.

# డ్రగ్స్ తో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకం

## -యువత యాంటి డ్రగ్ సోల్జర్స్‌గా ముందుకు రావాలి-ఎస్పీ వినీత్




మహబూబ్‌నగర్, నవంబర్ 21: డ్రగ్స్ యువతను బానిసలుగా మార్చి దేశ భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నాయని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్. గార్డెన్‌లో విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ నిర్వహించిన 'నషా ముక్త్ భారత్' అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

డ్రగ్స్ ఒక ఉగ్రవాదిలా సమాజాన్ని లోపల నుంచే నాశనం చేస్తున్నాయని హెచ్చరిస్తూ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ప్రతి యువకుడు, ప్రతి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పౌరులు కలిసి యాంటి-డ్రగ్ సొల్జర్లుగా పనిచేస్తేనే ఈ సమస్యను నిర్మూలించవచ్చని పేర్కొన్నారు.

అక్రమంగా గంజాయి లేదా ఇతర డ్రగ్స్ రవాణా, విక్రయం, వినియోగం ఎక్కడైనా గమనించిన వెంటనే 1908 టోల్ ఫ్రీ నంబర్ లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ రాజశేఖర్, సీఐ శివశంకర్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, సునీత, భజరంగ్ దళ్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, జిల్లా అధ్యక్షుడు వడ్ల శ్రవణ్, నగర అధ్యక్షుడు మురళి బట్టడ్, నరేష్, వెంకటరమణ, వెంకటేష్, ఆకాష్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి : విజయలక్ష్మి

హైదరాబాద్, నవంబర్ 21: బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని షాద్‌నగర్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి అన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా కమ్మదనం గురుకుల పాఠశాలలో శుక్రవారం బాల్య వివాహాలు, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లలను సంరక్షించు కోవాలిసన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

బాల్య వివాహాలను అరికట్టే విధంగా అందరూ కృషి చేయాలన్నారు.

అదే విధంగా మాదకద్రవ్యాలతో కలిగే దుష్ప్రభాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శారద, ఉపాధ్యాయులు, ప్రగతి ఎన్జీవో సభ్యులు ప్రగతి, తులసీ, డీసీపీయూ సభ్యులు శ్రీలత, గీత, ఏఎన్ ఎం మల్లిక, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు సాబేరా, వీరమణి, కొమురమ్మ, అస్వీయ, సుమతమ్మ పాల్గొన్నారు.

# కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి : డీఎస్పీ శివరామరెడ్డి



నల్గొండ, నవంబర్ 21: ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని నల్లగొండ డీఎస్పి శివరామరెడ్డి సిబ్బందికి సూచించారు. శుక్రవారం శాలిగౌరారం పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పెండింగ్ కేసులను పరిష్కరించేందుకు న్యాయాధికారులతో సమన్వయం చేసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్ సిబ్బంది పనితీరును స్థానిక ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి, ఎస్ఐ సైదులు ఉన్నారు.

# రహదారుల అభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే తలసాని



హైదరాబాద్, నవంబర్ 21: వాహనాల రాకపోకలకు మెరుగైన రహదారుల వ్యవస్థను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా పని చేస్తున్నామని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఫతేనగర్ ఫ్లైవర్ కింద సనత్‌నగర్‌లోని లోధా క్లబ్ హౌస్ నుండి మెథడిస్ట్ చర్చి వరకు రూ.33 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కార్పొరేటర్ కొలను లక్ష్మితో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఫతనగర్ ఫ్లై ఓవర్ కింద ఉన్న మెథడిస్ట్ చర్చి రోడ్డు మీదుగా లోధా క్లబ్ హౌస్ వరకు ప్రత్యామ్నాయం మార్గంగా ఉన్న ఈ రోడ్డు శిథిలావస్థకు చేరడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అయితే ఈ రహదారి నిర్మాణాలు పూర్తయితే మెథడిస్ట్ చర్చి రోడ్డు నుండి లోధా క్లబ్ హౌస్ మీదుగా సనత్‌నగర్ బస్టాండ్ చేరుకునేందుకు భారీ వాహనాలు మినహా ఇతర వాహనాలు సౌకర్యవంతంగా ఈ మార్గంలో రాకపోకలు సాగించగలవు. వాహనదారులు దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న ఇక్కడి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభానికి చొరవ తీసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ , డీఈ సందీప్, వైద్యధికారి చంద్రశేకర్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏడీఈ వంశీకక్రిష్ణ, జలమండలి డీజీఎం శ్రీనివాస్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ సురేష్‌లతో పాటు బీఆర్ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి, సురేష్‌గౌడ్, దాడి ప్రవీణ్‌రెడ్డి, వద్దె కరుణాకర్‌రెడ్డి, ఖలీల్, ఫాజిల్, కరీం లాలా తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే ఆయిల్‌పామ్ సాగు చేయాలి : బుర్రా నర్సింహారెడ్డి

నల్గొండ, నవంబర్ 21: : ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని రైతులకు అధిక ఆదాయాన్ని అందించే ఆయిల్ పామ్ తోటలను సాగు చేయాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బుర్రా నరసింహారెడ్డి రైతులను కోరారు. అనంతగిరి మండలంలోని గొండ్రియాలలో వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో నిర్వహించిన ఆయిల్ పామ్ సాగు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం పొందవచ్చున్నారు. ఆయిల్ పామ్ సాగు చేసిన రైతులకు ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తున్నట్లు చెప్పారు. డ్రిప్ పరికరాలకు ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, బీసీ, చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం, ఓసీ రైతులకు 80 శాతం రాయితీ వస్తుందని తెలిపారు.

రైతులు ఆయిల్ పామ్ పంట వేసిన తర్వాత అంతర పంటల సాగు, ఎరువుల నిమిత్తం ఎకరాకు రూ.4,200 చొప్పున నాలుగేళ్ల పాటు ప్రభుత్వం అందజేయనున్నట్లు వివరించారు. ఒక్కసారి నాటితే పంట దిగుబడి 3వ సంవత్సరం నుంచి మొదలై 30 ఏళ్ల పాటు ప్రతినెలా ఆదాయం వచ్చే ఏకైక పంట ఆయిల్ పామ్ మాత్రమే అన్నారు.

ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ ప్రాంతీయ ఉద్యానవన అధికారి వి.అనిత, విస్తరణ అధికారి రంగు ముత్యంరాజు, పతంజలి ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్, సంఘ డైరెక్టర్ నెల్లూరి వెంకటప్పయ్య, క్షేత్ర సహాయకులు బి.లక్ష్మణ్, వెంకటరత్నం, రైతులు నెల్లూరి వినయ్, చుంచు గురవయ్య, యడ్లపలి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

# గాజీనగర్ తండాలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన



నల్గొండ, నవంబర్ 21: కొండమల్లేపల్లి మండలం గాజీనగర్ తండాలో రూ.3.50 కోట్ల వ్యయంతో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శుక్రవారం భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ రంగం సుస్థిరంగా అభివృద్ధి చెందేందుకు స్థిరమైన విద్యుత్ సరఫరా అత్యంత కీలకం అని, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఒక సంవత్సరంలోనే దేవరకొండ నియోజకవర్గానికి 7 సబ్ స్టేషన్లు మంజూరు చేయించినట్లు, అందులో పొగిళ్ల, మేడారం, గాజీనగర్ సబ్ స్టేషన్ పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.

దేవరకొండ నుండి గాజీనగర్ వరకు డబుల్ రోడ్ నిర్మాణం, గాజీనగర్ నుండి షాకవెల్లి వరకు మట్టిరోడ్డు నిర్మించడంతో పాటు, గాజీనగర్ నుండి మల్లేపల్లి వరకు జరుగుతున్న రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా, గాజీనగర్ గ్రామంలో సీసీ వద్ద కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పెండ్లిపాకల ప్రాజెక్టు అభివృద్ధి కారణంగా 100 మీటర్ల పరిధిలో ప్రభావితమయ్యే 40 కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్‌లో పునరావాసం కల్పిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ విద్యాసాగర్, ఏడి సైదులు, ఏఈ లక్కిదాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, టీపీసీసీ సభ్యులు డా. వేణుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రేఖా శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, నాయకులు యుగంధర్ రెడ్డి, మేకల శ్రీనివాసులు, యాదగిరి, కాసర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెండ్లిపాకల చెరువులో చేప పిల్లల విడుదల

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాకల గ్రామంలో మత్స్య శాఖ నల్లగొండ వారి ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై గంగా పూజ చేసి అనంతరం చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువులకు ఒక కోటి 30 లక్షల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పెండ్లిపాకల చెరువు రొయ్యల పెంపకానికి అనువైనది కావడంతో ఈ ఏడాది రొయ్య పిల్లలను కూడా విడదల చేస్తున్నట్లు తెలిపారు. మత్స్య కారులకు అవసరమైన వలలు, పడవలు, వాహనాలను ప్రభుత్వం తరఫున అందజేసి వారి జీవనోపాధిని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాంతీయ మత్స్య కారులకు సౌకర్యంగా చాపల మార్కెట్ నిర్మాణం అతి త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఏడీ రాజారాం, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, టీపీసీసీ సభ్యుడు డా.వేణుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రేఖా శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిరాజ్ ఖాన్, మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, నాయకులు యుగంధర్ రెడ్డి, మేకల శ్రీనివాసులు, యాదగిరి, కాసర్ల వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ శక్రు నాయక్, జిల్లా సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కాగితాలు అక్కర్లేకుండానే గుర్తింపును పంచుకొనే సౌలభ్యాన్ని అందించనున్న ఆధార్ యాప్...

న్యూఢిల్లీ, నవంబర్ 21: 'ఆధార్ యాప్‌ను ఉపయోగించి ఆఫ్ లైన్‌గా ధ్రువీకరించడం' పై అవగాహనను కలిగించే వెబినార్‌ను భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) నిర్వహించింది. కొత్త ఆధార్ యాప్‌ను లాంఛనంగా ప్రారంభించడాని కన్నా ముందుగా నిర్వహించిన ఈ వెబినార్‌లో, వివిధ రంగాలకు చెందిన 250కి పైగా సంస్థలతో పాటు వ్యక్తులు పాలుపంచుకున్నారు. ఆఫ్ లైన్ ధ్రువీకరణతో ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయన్నది యూఐడీఏఐ ఈ సందర్భంగా వివరించింది.

యూఐడీఏ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ భువనేశ్ కుమార్ స్వాగతోపన్యాసాన్నిస్తూ ఏ లక్ష్యాలతో వెబినార్‌ను నిర్వహిస్తోందీ తెలియజేశారు. ఆఫ్ లైన్ ధ్రువీకరణను ప్రోత్సహించడం, దీని కోసం ఒక పక్కా వ్యవస్థను రూపొందించడం, త్వరలో పరిచయం చేసే ఆధార్ యాప్ సాయంతో ఆఫ్ లైన్ ధ్రువీకరణ సౌలభ్యానికి సంబంధించిన ముఖ్యాం శాలనూ, ప్రయోజనాలనూ, అవకాశాలనూ తెలియజెప్పడానికి ఈ వెబినార్‌ను నిర్వహిస్తున్నామన్నారు.

గుర్తింపును సరిచూసేటప్పుడు సౌకర్యవంతమైన పద్ధతిని, గోప్యతను కాపాడే పద్ధతిని ఆఫ్ లైన్ ధ్రువీకరణ విధానం ఇటు వినియోగదారులకూ, అటు సంస్థలకూ అందుబాటులోకి తెస్తుందని ఆయన చెప్పారు. ఆధార్‌ను గాని, ఆధార్ నకలునుగాని చూపించే లేదా ఈ పద్ధతిపై ఆధారపడే అవసరం లేకుండా ఆఫ్ లైన్ ధ్రువీకరణ చూస్తుందని ఆయన చెప్పారు. ప్రజలు మోసపోతుండటానికి ఆధార్‌ను లేదా ఆధార్ నకలును చూపే అలవాటు కూడా బహుశా ఒక కారణం కావచ్చన్నారు.

ఆఫ్ లైన్ ధ్రువీకరణ ఉద్దేశాన్నీ, పరిధినీ, ఆఫ్ లైన్ ధ్రువీకరణను ఎలా ఉపయోగించాలి అనే అంశాల్నీ యూఐడీఏఐ డీడీజీ శ్రీ వివేక్ చంద్ర వర్మ వివరించారు. సాంకేతిక ప్రణాళిక, ఏకీకరణ పద్ధతులు, రాబోయే కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ధ్రువీకరణ ప్రక్రియలను తీర్చిదిద్దడం గురించి కూడా వెబినార్‌లో చర్చించారు.

ఆఫ్ లైన్ ధ్రువీకరణకు సంబంధించిన అనేక అంశాలతో పాటు హోటళ్లలో దిగడం, రెసిడెన్షియల్ సొసైటీలోకి వెళ్లడం, కార్యక్రమాలకు హాజరు కావడం... ఇలాంటివి సహా ఇంకా ఏయే చోట్ల దీనిని ఉపయోగించవచ్చో యూఐడీఏఐ అధికారులు తెలిపారు. క్యూఆర్ ఆధారిత ధ్రువీకరణ సహా ఆఫ్ లైన్ ధ్రువీకరణలోని వివిధ పద్ధతుల్ని కూడా వారు వివరించారు.

వెబినార్‌లో పాల్గొన్న వారికి ఆఫ్ లైన్ ధ్రువీకరణ వల్ల కలిగే ప్రయోజనాలనూ ప్రతిదీ అర్థమయ్యేటట్లు చెప్పారు. ఆధార్‌కు సంబంధించిన సమాచారాన్ని పూర్తిగా ధ్రువీకరించడానికీ లేదా ఎంపిక చేసిన కొంత సమాచారాన్ని మాత్రమే ధ్రువీకరించడానికీ లేదా పంచుకోవడానికీ వెసులుబాటు ఉన్న విషయం, ముఖ ధ్రువీకరణ ద్వారా హాజరీని ఖాయపరచవచ్చన్న విషయం వంటివి ఈ ప్రయోజనాల్లో కొన్ని.

ఆధార్ సంఖ్యను కలిగి ఉన్న వారికి లభించే అనేక ఇతర ప్రయోజనాలను యూఐడీఏఐ అధికారులు ప్రస్తావించారు. ఉదాహరణకు... యాప్‌లో గరిష్ఠంగా అయిదు మంది కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలను చేర్చవచ్చు, ఆధార్‌లోని ఏ సమాచారాన్ని పంచుకోవచ్చనే విషయంలో పూర్తి నియంత్రణ గాని, ఎంపిక చేసిన సమాచారాన్ని గాని తెలియజేసేందుకు ఉన్న వెసులుబాటు, మరింత భద్రత కోసం ఒక క్లిక్ ద్వారా బయోమెట్రిక్ విధానంలో లాకింగ్, అన్‌లాకింగ్ సౌలభ్యాలు, ఇబ్బందులకు తావీయని విధంగా మొబైల్ నంబర్‌తో పాటు అడ్రసులో మార్పును పొందుపరిచేందుకు అవకాశాలు.. దీన్లో ఉన్నాయన్నారు.

ఈ వెబినార్‌లో కొత్త వ్యవస్థతో జతపడ్డ భాగస్వాములు ఎంతో ఉత్సాహంగా స్పందించారు. వాళ్లు అడిగిన అనేక ప్రశ్నలకు యూఐడీఏఐ బృందం సమాధానాలిచ్చింది. ఏయే రకాలుగా ఉపయోగించుకోవచ్చు, సాంకేతికంగా ముడిపడాల్సిన అవసరం, ఆఫ్ లైన్ ధ్రువీకరణను కోరే సంస్థల (ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ సీకింగ్ ఎంటిటీస్.. ఓవీఎస్‌ఈల) రూపంలో దీన్లో చేరే ప్రక్రియను తెలుసుకోవడానికిగాను యూఐడీఏఐతో అనుబంధాన్ని ఏర్పరు చుకోవాల్సిందిగా వెబినార్‌లో పాలుపంచుకున్నవాళ్లను ప్రోత్సహించారు.

కార్యక్రమం చివర్లో, ప్రజలకు మరిన్ని సౌకర్యాలను అందించడంతో పాటు దేశవ్యాప్తంగా భద్రమైన డిజిటల్ గుర్తింపు సేవలను పటిష్ఠపరచాలన్న ధ్యేయంతో త్వరలో తీసుకు వస్తున్న కొత్త ఆధార్ యాప్‌తో మరిన్ని సౌకర్యాలను అందుకొంటూ, అవకాశాలను గురించి తెలుసుకొంటూ ఉండటానికి దీంతో అనుబంధాన్ని ఏర్పరుచుకోవాల్సిందిగాను, ఆఫ్ లైన్ ధ్రువీకరణ వ్యవస్థను ప్రోత్సహించాల్సిందిగాను సంస్థలనూ, భాగస్వాములనూ కోరారు.

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం జెండా ఆవిష్కరణ

## - తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సదస్సు

ఖమ్మం, నవంబర్ 21 (నేటినిజం ప్రతినిధి) :తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల వెంకట నరసయ్య ముదిరాజ్ ఆదేశాల మేరకు శుక్రవారం ఖమ్మం నగరం 14, 15 డివిజన్లో కొత్తగూడెంలో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ సదస్సు పెద్దచెరువు మత్స్య పారిశ్రామిక సొసైటీ అధ్యక్షులు ముద్రబోయిన అప్పారావు అధ్యక్షతన జరిగింది, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ సీనియర్ నాయకులు చింతకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్ జెండా ఎగురవేసి అభినందనలు తెలియజేసినారు, అనంతరం మత్స్యకారుల దినో త్సవం సమావేశానికి కొత్తగూ డెం పెద్ద చెరువు పారిశ్రామిక శాఖ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సదస్సులో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు ముదిరాజ్, ఖమ్మం జిల్లా మత్స్య పారిశ్రామిక హడక్ కమిటీ చైర్మన్ మామిడి వెంకటేశ్వర్లు, ముదిరాజ్



మహాసభ ఖమ్మం జిల్లా గౌరవ సలహాదారులు పగడాల మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు సముచిత స్థానం కల్పించాలని అదేవిధంగా చట్టసభల్లో మేమెంతో మాకంత వాట ఇచ్చి పాలకులుగా అవకాశాలు కలిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మత్స్యకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు అక్కి కోటయ్య ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు లింగనబోయిన లక్ష్మణ్ ముదిరాజ్, బిసిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ములకలపల్లి సంగమేశ్వర రావు ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె రాంబాబు ముదిరాజ్, కార్యదర్శి నర్ల శేషయ్య ముదిరాజ్, బీసీ జేఏసీ ఖమ్మం జిల్లా కన్వీనర్ రాంబాబు, మత్స్య పారిశ్రామిక జిల్లా డైరెక్టర్ తిప్పట్ల నరసింహారావు ముదిరాజ్, ప్రకాష్ నగర్ మత్స్య పారిశ్రామిక అధ్యక్షులు చెన్నబోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్, జిళ్ళచెరువు మత్స్య పారిశ్రామిక అధ్యక్షులు ముద్రబోయిన రాంబాబు ముదిరాజ్, కొత్తగూడెం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుడిగ వెంకన్న ముదిరాజ్, రావుల సంజీవరావు ముదిరాజ్, పోతురాజు వెంకటేశ్వర్లు ముదిరాజ్, బోయిన వెంకన్న ముదిరాజ్, మాకనబోయిన నాగేశ్వరరావు ముదిరాజ్, చింతకాయల లక్ష్మీనారాయణ ముదిరాజ్, బుడిగ ఉపేందర్ ముదిరాజ్, తదితర ముదిరాజ్ పెద్దలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మల్లి బాబు యాదవ్, పుచ్చకాయల వీరభద్రం



ఖమ్మం, నవంబర్ 21 (నేటి నిజం ప్రతినిధి) : కావేపల్లి మండలం లోని గోవింద్రాల గ్రామా నికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ బొడ్డు సునీత- లక్ష్మీ నారాయణ అత్తయ్య బొడ్డు సక్కుబాయి పండితాపురం కాంగ్రెస్ నాయకులు ధరావత్ లాకు సతీమణి ధరావత్ మీరి లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం నాడు జరిగిన దశదినకర్మ కార్యక్రమాలలో మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్, కావేపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొంతమంది పార్టీ కార్యకర్తలతో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ...ఎంత తొందరగా ఇండ్లు నిర్మించుకుంటే ఇండ్ల బిల్లులు అంత త్వరగా మంజూరు అవుతాయని,ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని,రాబోయే గ్రామ పంచాయతీల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతోని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్,బానోతు నరసింహ నాయక్,నల్లమోతు మల్లి కార్జున్,తోటకూరి శివయ్య,నల్లమోతు రవి,బొడ్డు లక్ష్మీ నారాయణ ,శీలం పుల్లయ్య,గబ్రు నాయక్, కేలోత్ భాస్కర్,పుచ్చకాయల సత్యనారాయణ,భూక్య నాగేంద్ర బాబు, పాటిబండ్ల ప్రసాదు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, దారావత్ లాలు,లాకు ప్రేమ్ కుమార్,భూక్య రవి, సోమనబోయిన మల్లికార్జున్,బాదావత్ నాగరాజు,బానోత్ మంగీ లాల్, బానోత్ రాము, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం



న్యూఢిల్లీ, నవంబర్ 21:శబరిమల వాసుడు శ్రీ మణికంఠుడు అయ్యప్ప స్వామిని నారాయణ పేట జిల్లా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి దర్శించుకున్నారు.

శుక్రవారం రోజు ఆయన కేరళ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమల లో అయ్యప్ప కొండపై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దర్శనంతో జన్మ ధన్యమైంది అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తో పాటు మక్తల్ నియోజకవర్గ ప్రజల సుభిక్షంగా ఉండాలని ప్రాంతం అభివృద్ధి కోసం అయ్యప్ప స్వామిని వేడుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మిజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వెంబడి బీఆర్ఎస్ నాయకులు రిటైర్డ్ ఎస్ఎల్డీసి ప్రిన్సిపల్ కె.సుదర్శన్ రెడ్డి, నాయకులు గార్లపల్లి నరసింహారెడ్డి, ఈశ్వర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని ఈ నెల 21న న్యూఢిల్లీలో నిర్వహించనున్న మత్స్య విభాగం

న్యూఢిల్లీ, నవంబర్ 21:ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ శాఖలో భాగమైన మత్స్య పరిశ్రమ విభాగం ఈ నెల 21న న్యూఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్లో నిర్వహించనుంది. "భారత్లో నీలి పరివర్తన: సముద్ర ఆహారోత్పత్తుల విలువ పెంచే ప్రక్రియను బలోపేతం చేయడం" ఈ సంవత్సర ఇతివృత్తంగా ఉంది. ఈ ఇతివృత్తం సముద్ర, మంచినీటి జలాల్లోని ఆక్వాటిక్ ఉత్పత్తుల్ని ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి అభివృద్ధి చేయాలన్న భారత్ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రారంభ సదస్సులో మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ (ఎంఓఎఫ్ఏహెచ్ అండ్ డీ), పంచాయతీ రాజ్ శాఖ కేంద్ర మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ దృశ్య మాధ్యమం ద్వారా పాలుపంచుకుంటారు. న్యూఢిల్లీ నుంచి ఎంఓఎఫ్ఏహెచ్ అండ్ డీ, పంచాయతీ రాజ్ శాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్.పి. సింగ్ బఘేల్, ఎంఓఎఫ్ఏహెచ్ అండ్ డీ, మైనారిటీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ జార్జి కురియన్ కూడా పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి మన దేశంతో పాటు, 27 దేశాల ప్రతినిధులు హాజరవుతారు. విదేశాల భాగస్వామ్యం... నీలి ఆర్థిక వ్యవస్థలో భారత్ ప్రపంచ స్థాయి భాగస్వామ్యాలు అంతకంతకూ విస్తరిస్తుండటాన్ని సూచిస్తోంది.మత్స్య పరిశ్రమతో పాటు చేపలు, రొయ్యల పెంపకంలో ట్రేసె బిలిటీ అంశంపై జాతీయ ప్రణాళికా పత్రాన్ని ఈ కార్యక్రమంలో విడుదల చేస్తారు. మత్స్య పరిశ్రమ, చేపలు, రొయ్యల పెంపకంలో ఒక కేంద్రీకృత డిజిటల్ ట్రేసెబిలిటీ వ్యవస్థను ఏర్పాటుచేయాలనేదే ఈ ప్రణాళికా పత్రం లక్ష్యం. దేశీయ, అంతర్జాతీయ నియ మావళిని తప్పక అనుసరించేటట్లు చూస్తూ, ఆహార భద్రతను ప్రోత్సహించడం, దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకోవడం, మార్కెట్ల లభ్యతను మెరుగుపరచడం అనేవి కూడా జాతీయ ప్రణాళిక పత్రం లక్ష్యాలే. దీనికి అదనంగా, మత్స్య పరిశ్రమతో పాటు చేపలు, రొయ్యల పెంపకంలో దీర్ఘకాలిక ప్రాతిపదికతో ఉండే అనేక ప్రధాన కార్యక్రమాల్ని ప్రారంభిస్తారు.ఈ కార్యక్రమాల్లో... జలచరాల విషయంలో ఎస్ఓపీలు, స్మార్ట్, ఏకీకృత హార్బర్లకూ, చేపల ల్యాండింగ్ కేంద్రాలకూ, రిజర్వాయర్ ఫిషరీస్ మేనేజ్‌మెంటుతో పాటు తీర ప్రాంతాల్లో చేపలు, రొయ్యల పెంపకానికీ మార్గదర్శకాల్ని సూచిస్తారు.

భారత్‌లో చేపలు, రొయ్యల పెంపక రంగం అంతటా బాధ్యతాయుత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొన్న ఒక సమగ్ర నమూనా చిత్రాన్ని ఈ కార్యక్ర మాలు కళ్లెదుట నిలపనున్నాయి.ఈ కార్యక్రమంలో భాగంగా రెండు సాంకేతిక సదస్సుల్ని కూడా నిర్వహిస్తారు. విధాన రూపకర్తలు, సముద్ర ఆహారోత్పత్తుల ఎగుమతిదారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, అంకుర సంస్థలు, ఇతర ఆసక్తిదారులు ఈ సాంకేతిక సదస్సుల్లో పాల్గొంటారు. "మత్స్య పరిశ్రమ, చేపలు, రొయ్యల పెంపకం రంగాల్లో విలువ జోడింపును అమలుచేస్తూ అభివృద్ధిని ప్రోత్సహించడం"పై ఒకటో సాంకేతిక సదస్సును నిర్వహిస్తారు.

# కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామిదేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఆరంభం..

## ప్రతిష్ట మహోత్సవ వేడుకల కోసం విచ్చేసిన శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి ....



కరీంనగర్, నవంబర్21: (నేటినిజం ప్రతినిధి) తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్( ఎల్ ఎం డి) గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ పుణ్యక్షేత్ర ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు శుక్రవారం రోజున కన్నుల పండుగగా, అంగరంగ వైభవం గా ప్రారంభమయ్యాయి. శ్రీ అయ్యప్ప స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీ దేవి, నవగ్రహ, విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో భాగంగా శాస్త్రోక్త కంగా పూజలు నిర్వహించి , ఆయా విగ్రహాలతో మహాత్మా నగర్ గ్రామంలో భారీ ఊరేగింపు చేపట్టారు. అయ్యప్ప నామ స్మరణతో , అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనుల సందడి మధ్య దేవత విగ్రహాల ఊరేగింపు కన్నుల పండుగగా కొనసాగింది. అలాగే శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్ఠా మహాకుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున ఉదయం 8:30 గంటల నుండి మంగళ వాయిద్యము, చతుర్వేదముల స్వస్తి, పుణ్యాహావాచనము, ఆచార్యాది రుత్విక్ వర్ణములు, యజ్ఞశాల ప్రవేశము, యజ్ఞశాల సంస్కారము, నవగ్రహ, మాతృక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది మండల దేవతా స్థాపనములు, హోమ కుండ సంస్కారము, అగ్ని ప్రతిష్ట ప్రధాన దేవతా హోమములు, సాయంత్రం 4:30 గంటల నుండి గణపతి, నవగ్రహ, ప్రధాన దేవత మూరుల, మూల మంత్ర వాహనములు, పంచగ వ్యాధి వాసపూర్వక జలాధివాసము, హారతి, మంత్ర పుష్పము, తీర్థ ప్రసాద వినియోగముల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ విద్యారణ భారతీయ స్వామి ప్రతిష్ట మహోత్సవ వేడుకల కోసం శుక్రవారం మధ్యాహ్నం మహాత్మ నగర్ విచ్చేశారు. శుక్రవారం రోజున ప్రారంభమైన వైధిక కార్యక్రమాలు వేదమూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. గురు స్వామి కావేటి పరమేశ్వర స్వామి , ఆలయ కమిటీ నిర్వాహకులు , అయ్యప్ప భక్తులు , మహాత్మ నగర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకల కోసం తరలివచ్చిన అయ్యప్ప భక్తులు, ప్రజలకు అన్న ప్రసాద వితరణ , అల్పాహారం ఏర్పాటు చేశారు.

# సిసిఐ కేంద్రాన్ని సందర్శించిన ఎంపీ

కరీంనగర్, నవంబర్ 21: దండేపల్లి మండలం కన్నెపల్లి గ్రామంలోని వెంకటేశ్వర కాటన్ మిల్ లో సిసిఐ అధ్వర్యంలో ఎర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మార్కెట్ ధరల మార్పులు, కొనుగోలు కేంద్రాల్లో వస్తున్న సమస్యలపై మిల్ నిర్వాహకులు, రైతులతో వివరం గా ఎంపీ చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పత్తి రైతులు పడుతున్న కష్టాలను ప్రత్యక్షంగా తెలుసు కోవడం చాలా అవసరమని, వారికి న్యాయమైన ధరలు, సకాలంలో కొనుగోలు, పారద ర్శక విధానాల అమలు కోసం అవస రమైన చర్యలు తీసుకు నేలా అధికారులతో చర్చిస్తానని హామి ఇచ్చారు.

# ఏడవలిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ..





అమరావతి, నవంబర్ 21:తెలుగు జాతి గర్వానికి ప్రతీకగా నిలిచిన మహానాయకుడు, దివంగత నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహాన్ని పత్తికొండ నియోజకవర్గంలోని మద్దికెర మండలం ఏడవలి గ్రామంలో శనివారం ఘనంగా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కా రెడ్డి పాల్గొని భావోద్వేగపూర్వకంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు ఎన్టీఆర్ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, "ఒక ఉద్యమం.. ఒక యుగం.. ఒక ప్రజా హృదయం" అంటూ ఆయన సేవలను స్మరించారు. పేద ప్రజల కోసం ఆవిర్భవించిన నాయకుడిగా, తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు గౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన యుగపురుషుడిగా ఎన్టీఆర్ నిలిచారని అన్నారు.

పేదల ఆకలి తీర్చే పాలన, ప్రజలకు ఆత్మగౌరవం కల్పించే ప్రభుత్వ విధానాలు ఎన్టీఆర్ యుగంలోనే ప్రజలు అనుభవించారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి తెలుగుదేశం కార్యకర్త కర్తవ్యమని పేర్కొన్నారు. పార్టీ అడుగులు ఎన్టీఆర్ చూపిన దారిలోనే ముందుకు సాగుతున్నాయని నాయకులు తెలిపారు.

విగ్రహావిష్కరణ వేడుకతో ఏడవలి గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరిం చుకుంది. తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, గ్రామ పెద్దలు, అభిమానులు భారీగా హాజరై ఎన్టీఆర్ గారికి నివాళులు అర్పించారు. "జై ఎన్టీఆర్" నినాదాలతో గ్రామం అంతట మార్మోగింది. ఎన్టీఆర్ విగ్రహం స్థాపన రాబోయే తరాలకు ఆయ న సేవలు, త్యాగాలు, విలువలు చెరగని స్ఫూర్తిగా నిలుస్తుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు అబ్దుల్ మన్నాన్‌ను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 21:(నేటినిజం ప్రతినిధి): సీనియర్ పాత్రికేయులు, ప్రముఖ కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్ ని బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి తోపాటు సీనియర్ జర్నలిస్ట్ గో గి కార్ శ్రీనివాస్ పరామర్శించారు. గురువారం మన్నన్ మాతృమూర్తి మరణించిన నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ మన్నన్ నివాసంలో కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్పు కల్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాం" అని తెలిపారు. కుటుంబ సభ్యులకు పరామర్శకులు ఆత్మీయ ధైర్యం అందించి, ఈ దుఃఖ సమయంలో భగవంతుడు శాంతి ప్రసాదించాలని కోరారు. బి ఆర్ఎస్, గుడిసె దేవరాజు శీలం విజయ్, పాల్గొన్నారు.

# ప్రతి గింజను కొనుగోలు చేస్తాం : మార్కెట్ చైర్మన్ సత్యం

నల్గొండ, నవంబర్ 21:రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసి మద్దతు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మండలంలోని నారమ్మగూడెంలో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ధాన్యం విక్రయాల్లో నిబంధనలు పాటించాలని కోరారు. కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నరహరి, సీసీ సైదులు, మాజీ సర్పంచ్ కొండా కృష్ణవేణి, మాజీ వైస్ ఎంపీపీ బైరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా శ్రీనివాస్ రెడ్డి ముంగి శివమారయ్య, గడ్డం గోవింద రెడ్డి ,దుబ్బాకుల రాంరెడ్డి ,బైరెడ్డి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయుడు సస్పెన్షన్

ఆదిలాబాద్, నవంబర్ 21:మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం పెద్దనపల్లి ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాల ఎస్జీటీ ఉపాధ్యాయుడు ఎన్ కృష్ణారావును ఐటీడీఏ అధికారులు సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం పట్ల సస్పెన్షన్ చేస్తునట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విద్యార్థులతో తీసుకో వాలి స్న ఫోటోలను సూచన ప్రకారం అప్‌లోడ్ చేయకపోవడం, ముందు అనుమతి తీసుకో కుండా సెలవులు తీసుకున్నారు. గతంలో జారీ చేసిన షోకాజ్ నోటీసుకు, హెచ్చరిక మెమో ఉన్నప్పటికీ హాజరు, విధుల నిర్వహణలో ఎలాంటి మెరుగుదల కనిపించకపోవడం, అకాడమిక్ రిజిస్టర్లు, రికార్డులు నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం పట్ల సస్పెండ్ చేశారు.

ఉత్తర్వులు అమలు ఉన్నంత కాల ం ఎటువంటి అనుమతి లేకుం డా హెడ్ క్వార్టర్ విడిచి వెళ్లరా దని ఆదేశాలు జారీ చేశారు.

# 'జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి'

## -నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో ఏఓ కు టీడబ్ల్యూజేఎఫ్ వినతి



నల్గొండ, నవంబర్ 21:జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయం ముందు జర్నలిస్టులు నిరసన చేపట్టారు. అనంతరం కార్యాలయంలోని పరిపాలన అధికారి మోతిలాల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండి అయూబ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మూడు సంవత్సరాలుగా అక్రిడేషన్ కార్డులు ఇవ్వకపోగా, దానిని రెన్యువల్ చేసుకుంటూ పోతున్నారన్నారు. ఈ మూడేళ్ల కాలంలో అనేక మంది జర్నలిస్టుల మార్పులు చేర్పులు జరిగాయని, దాని వల్ల వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ రాక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం తక్షణమే కొత్త అక్రిడేషన్ కార్డు జారీ చేసే విధంగా విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

జిల్లాల వారీగా అక్రిడేషన్ కమిటీలను నియమిం చాలన్నారు. అలాగే అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. మండలాల వారిగా పనిచేసే జర్నలిస్టులకు మండల కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం జారీ చేసిన హెల్త్ కార్డులు ప్రైవేట్, కార్పొరేటర్ ఆస్పత్రుల్లో చెల్లు బాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఆ కార్డుల వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అన్ని ప్రభుత్వ, కార్పోరేట్ ఆస్పత్రుల్లో చెల్లుబాటు అయ్యేలా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

మహిళా జర్నలిస్టులు విధులు ముగించుకుని రాత్రి వేళలో ఇంటికి వెళ్లే సమయంలో రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేసి సమస్యలు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కోరగా, ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపిస్తానని ఏఓ మోతిలాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు సాదత్ అలీ, వరుణ, జిల్లా నాయకులు పుష్పలత, ఖాజా నాజీముద్దీన్, నరేందర్ రెడ్డి, నాగయ్య, రామకృష్ణ, బాలరాజు, సైదులు, హారికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన హరీశ్‌రావు



సిద్దిపేట, నవంబర్ 21: ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. నిజానికి ఇందిరా నగర్ పాఠశాల అంటే ఉత్సాహంగా ఉండే విద్యార్థులు గుర్తుకొస్తారు.. నేనెప్పుడూ ఈ స్కూల్ కి వచ్చినా ఒక కొత్త శక్తిగా తిరిగి వెళ్తాను.. ఇది ఒక గొప్ప భావన అని అన్నారు. ఇంత బాగా తీర్చి దిద్దినందుకు, విద్యార్థులను ఇంత బాగా ప్రోత్సహిస్తున్నందుకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

సిద్దిపేటకు ఉపాధ్యాయులు రావాలని కొందరు అనుకుంటారు, కానీ ఇందిరానగర్ రావాలంటే చాలామంది భయపడతారని హరీశ్‌రావు అన్నారు. కానీ ఇక్కడికి వచ్చిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు అభినందనలు అని అన్నారు. ఇష్టంతో పనిచేస్తు న్నారు కాబట్టి ఇంతటి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. నేను సహకారం మాత్రమే చేయగ లుగుతాను.. కానీ ఆ విజయం మన ఉపాధ్యాయుల పట్టుదల, కృషి తోనే సాధ్యమని చెప్పారు. నిజంగా విద్యార్థులు, తల్లిదండ్రుల పక్షాన మా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు.

ఈ రాష్ట్రంలో టాప్ 10 స్కూల్స్‌లో ఇందిరానగర్ టాప్ 3 లో ఉందని హరీశ్‌రావు తెలిపారు. ఇంకొంచెం ఫెసిలిటీస్ ఇవ్వగలిగితే ఇంకా ముందుకెళ్తారని అన్నారు. పాఠశాల అభివృద్ధికి ల్యాబ్, డైనింగ్ హాల్ కావాలని అడిగారని.. అవి నెల రోజుల్లోనే అందిస్తానని తెలిపారు. అవసరమైతే తన సొంత డబ్బులతో చేస్తానని.. లోటు మాత్రం రానియ్యనని పేర్కొన్నారు. నేను ఏది చేయాలనుకున్నా కూడా ఫస్ట్ చేయగలిగింది ఇందిరానగర్ స్కూల్‌కు మాత్రమే నని స్పష్టం చేశారు.

సిద్దిపేటలో ఫార్మసీ కాలేజ్ కట్టించామని. దానికి మన ఎగ్జిబిషన్ సొసైటీ వాళ్ల సహ కరంతో నా సొంత డబ్బులతో ఆరు ఎకరాల స్థలం కొని బీ ఫార్మసీ కళాశాల కట్టించానని హరీశరావు తెలిపారు. సిద్దిపేట లో రెండు మెడికల్ కాలేజీలు, రెండు నర్సింగ్ కాలేజీలు, రెండు పారా మెడికల్ కాలేజీలు, నాలు గు పాలిటెక్నిక్ కాలేజీలు, హార్టి అగ్రికల్చర్ ఇలా అన్ని విద్యాలయాలు ఉన్నాయని అన్నారు. ఇక్కడ విద్యార్థులు విద్యతో పాటు జాతీయస్థాయి క్రీడల్లో రాణిస్తున్నారని తెలిపారు. జి.ఖ.ఊ.నా ఇందిరానగర్ నుంచి మహ మ్మద్ అనాస్ నేషనల్ ఫుట్‌బాల్ చాంపి యన్‌షిప్‌లో కెప్టెన్‌గా ఉండటంగర్వకారణమని పేర్కొన్నారు.

# స్మార్ట్ పెట్టుబడితో అధిక సంపద

హైదరాబాద్, నవంబర్ 21:స్మార్ట్ పెట్టుబడితో అధికంగా సంపదను సృష్టించవచ్చని పాలసీబజార్ ఇన్వెస్ట్మెంట్ హెడ్ పవిత్ లౌల్ తెలిపారు. చాలా మంది భారతీయులకు పెట్టుబడులు అంటే కేవలం డబ్బు పెరగడం మాత్రమే కాదని, జీవిత లక్ష్యాలను సాధించడానికి భరోసా కల్పించడం కూడా అన్నారు. అవి రిటైర్మెంట్ ప్లానింగ్, పిల్లల విద్య, భవిష్యత్తుకు భద్రత అన్నారు. ప్రతి పెట్టుబడికి ఒక దీర్ఘకాలిక స్వప్నం ఉంటుందన్నారు. ఇది షేర్ మార్కెట్ ఎప్పుడు పెరుగుతుందో.. తగ్గుతుందో.. అంచనా వేసే విషయం కాదన్నారు. అనేక ఏళ్లు నిరంతరం పెట్టుబడి పెట్టడంలోనే ఉంటుందన్నారు. ఈ రోజుల్లో పెట్టుబడి ప్రపంచం వేగంగా మారిపోతుందన్నారు. ఈ సమయంలో నూతన తరం యూఎల్ఐపీ (యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్స్) ఒక ఆశాదీపం అన్నారు.

ఇప్పుడు యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్స్ కు మళ్లీ ప్రాధాన్యత పెరిగిందన్నారు. ఎందుకంటే, ఇవి నిజమైన సంపదను సృష్టించడంలో ఒక అలవాటును ప్రోత్సహిస్తాయన్నారు. దీర్ఘకాలం, నిరంతరం పెట్టుబడి పెట్టడాన్ని ఒకప్పుడు ఖరీదైన పెట్టుబడి అని విమర్శించే వారన్నారు. కానీ ఈరోజుల్లో ఇవి పారదర్శకంగా, తక్కువ ఖర్చుతో, పన్ను ప్రయోజనాలతో కూడిన ఆర్థిక ఉత్పత్తులుగా అభివృద్ధి చెందాయన్నారు. మార్కెట్‌కు అనుసంధానమైన పెట్టుబడులు ఉత్తమమన్నారు. ఉదాహరణకు ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లు ప్రతి ఆర్థిక సంవత్సరంలో రూ.1.25 లక్షల పైగా లాభాలపై 12.5 శాతం దీర్ఘకాలిక మూలధన లాభ పన్నుకు లోబడి ఉంటాయన్నారు. సెక్షన్ 10(10డీ) ప్రకారం.. ఏటా చెల్లించే ప్రీమియం రూ.2.5 లక్షలలోపు ఉంటే, సమ్ అష్యూర్డ్ (బీమా కవరేజ్) ప్రీమియం కంటే కనీసం 10 రెట్లు ఉంటే, అప్పుడు దీని మెచ్యూరిటీ అమౌంట్ పూర్తి పన్ను మాఫీ అవుతుందన్నారు. ఖర్చులు ఎక్కువగా ఉండే సాధారణ మ్యూచువల్ ఫండ్లలో అయితే, పన్ను తరవాత మిగిలే మొత్తం ఇంకా రూ.10 నుంచి 12 లక్షలు తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు.

# బీజేపీ పార్టీకి భారీ షాక్..

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో చేరికలు




రాజన్న సిరిసిల్ల, నవంబర్ 21:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు సరిపెల్లి కార్తీక్, లిక్కిడి జితేందర్య ఆధ్వర్యంలో వారి మిత్రబృందం 50 మంది బీజేపీ పార్టీని వీడి, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. దీంతో భారతీయ జనతా పార్టీకి షాక్ తగిలింది.




Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com